ఆంధ్రపత్రిక

318340

Regd No M. 1118 | సంపుటం 39. సంచిక 180 | FOUNDER DESODHARAKA K NAGESWARA RAO | గురువారం 2-10-1952 వెల 1 అణా. హోల్ 0-1-2.

శాంతి సౌఖ్యాలకు ఆలవాలమైన మానవసంఘానికి పునాదులు వేసిన మహామహుడు

అంతర్జాతీయ రాజకీయ రంగంలో గాంధి మహాత్ముని పదచిహ్నాలు

నేడు మహాత్ముడు జన్మించిన పుణ్యదినం; దేశంలోవున్న భారతీయులూ, విదేశాలలోవున్న భారతీయులేకాక మానవజాతిలో దయాసత్యశౌచాది పరమధర్మాలయందు విశ్వాసంగల ప్రజలందరూ, శాంతిప్రవక్తగా ఆయన్ను సంస్మరించి జయంతిమహోత్సవం జరుపుకుంటారు. ఈ పర్వదినాన, మహాత్మునకు అత్యంత సన్నిహితులైన శ్రీ నగేంద్రాస్ మజుందార్ గాంధిజీ పుణ్యచరిత్రను సంక్షిప్తంగా మనకు అందజేస్తున్నారు.

భారతదేశం, ప్రపంచానికి అందజేయగల మహాసందేశం ఒకటి వున్నదని నేను ఆత్మశుద్ధిగా విశ్వసిస్తున్నాను' అని 1920 సం॥ ఆగస్టు 11 వ తేదీన "యంగ్ ఇండియా" పత్రికలో గాంధిజీ వ్రాయగా వ్రాశారు

తిరిగి ఆదే సంవత్సరం అదే పత్రికలో డిశెంబరు 29 వ తేదీన ఇలా వ్రాశారు:

'అహింసాత్మకమైన సహాయ నిరాకరణద్వారా యీ ఉద్యమం విజయాన్ని పొందగలిగితే, ఇంగ్లీషువాళ్లు ఇక్కడ ఉండిపోదలచినా వెళ్లిపోదలచినా ఆ కార్యక్రమమంతా స్నేహితుల నుగ్య జరిగినట్టే జరుగుతుంది నిజాయితీ గల సౌహార్దాముల మధ్య జరిగే సక్రమమైన ఒడంబడిక లాంటిది జరిగి వారు శాంతిగా వైదొలగిపోగలరు'—ఈ వాక్యాలు అక్షరాలా అలా జరగటం విభ్రాంతి గొలిపే విషయం.

ఈ పేళ, యావద్భారతంలో నే కాక యావత్ప్రపంచంలో భారతీయులెక్కడెక్కడున్నారో అక్కడెక్కడల్లా గాంధీ జయంతి మహోత్సవాలు జరుగుతై అంతేగాదు అహింసా శాంతి సత్యాల మహాప్రవక్తగా ఆయనపట్ల భక్తి విశ్వాసాలున్న ప్రపంచ ప్రజలందరు ఆయన జన్మించిన ఈ అక్టోబరు 2 భాదినాన్ని పర్వదినంగా పరిగణించుతారు.

అక్టోబరు 2 వ తేదీన, గాంధిజీ కతియావాడ్‌లోని పోరోబందర్ పట్నంలో జన్మించారు. మహాత్ముని జీవితచరిత్రను, ఆయన సాధించిన మహాకార్యాలనూ వివరించుతూ అనేకమంది మహాకవులు అనేక ఉద్గ్రంథాలు రచించారు మహాత్మా వారసదూ, ప్రియ శిష్యుడూ అయిన ప్రధాని నెహ్రూగారు కూడా వ్రాశారు మహాత్ముని చరిత్ర సందేశమును, ఆయన నిరంతరం తెత్తెపిడిన కూడ, ప్రపంచానికి సత్యాగ్రహం కల్పించిన మహాయుధాన్ని ఇది మహాత్ముడు మానవజాతికి ఇచ్చిన మహాసంపద ఆదినిమ్మనుకు ఈ సత్యాగ్రహాన్నే ఆయన స్వరం బిందుగా దక్షిణాఫ్రికాలో ఇంగ్లండ్‌లో బారిస్టర్ ఎట్లా అయ్యారు, పోరోబందర్‌లో కొంతకాలం న్యాయవాదిగా పనిచేసిన అనంతరం, 1893 ఏప్రియల్ అయన దక్షిణాఫ్రికా నెళ్లవలసిన అగత్యం కలిగింది. అక్కడి ఒక భారతీయ వ్యాపార సంస్థకు సంభవించిన వ్యవహారపు చిక్కుల్లో సలహా యివ్వటానికి గాంధీజీని పిలిపించారు. దక్షిణాఫ్రికాలో వుండేగానే, పశుబలాన్ని ఎదుర్కోడ దగిన పరమాయుధంగా గాంధిజీ ఈ సత్యాగ్రహ మహాయుధాన్ని సృష్టించారు

అక్కడికెళ్లవాళ్ళి వల్ల తన భారత జాతి సోదరులు భరించుచున్న అవమానాలను చూచి ఆయన హృదయం దహించుకు పోయింది. ఏమైనా సరే ప్రతిఘటించి తీరాలని కృతనిశ్చయులైనారు న్యాయవాదిగా అక్కడికి వెళ్లిన వ్యక్తి, రాజకీయ నాయకుడుగా మారి అక్కడే వుండిపోయారు 21 సంవత్సరాలు దక్షిణాఫ్రికాలో నే వుండి సత్యాగ్రహ సమరాన్ని విజయవంతంగా సాగించారు. దీని ప్రతిఫలమే గాంధీ స్మట్సు ఒడంబడిక. దీనివల్ల అక్కడి భారతీయుల స్థితిగతులు కొంతి కాసుపడ్డా సంపూర్ణమైన స్వేచ్ఛా పరిస్థితి లభించలేదు ఇంతిలో ఆయన మాతృదేశం నుంచె పిలుపు వెళ్లింది. 1915 జూలైలో గోఖేల్ గారి సలహా సంప్రదింపులతో భారత జాతి యోధ్యమాన్ని నడుపటానికి యిక్కడికి వచ్చారు. తన సత్యాగ్రహ సుహాయుధాన్ని చాలనం చెయ్యటానికి ఇక్కడ విస్తృతావకాశం కనిపించింది వరసని పరంపరగా అనేక దండయాత్రలు సాగించారు చాంపారన్ సత్యాగ్రహం అహమ్మదాబాద్ మిల్లుకార్మికుల సత్యాగ్రహం, కిరాఫల్ ఉద్యమం. దండి సత్యాగ్రహం దాడి తరువాతి దాడి పరంపరగా సాగించి విజయం చేకూర్చారు.

భారతదేశం సంగతి ఇలావుండగా, దక్షిణాఫ్రికాలో యిప్పటికి మూడు దశాబ్దాలక్రితం ఆయన అంకురారోపణ చేసిన సత్యాగ్రహోద్యమం యిప్పుడు తిరిగి ప్రజ్వలించి పరిణామదశనుఅందుకుని ప్రపంచంలోని వా వా దేశాల వారినీ విభ్రాంతిపరుస్తోంది. ఎప్పటికైనా మలాను ప్రభుత్వం లొంగి రావాలి లేదా అంతమై పోవాలి మధ్యే గత్యంతరంలేదు. భారత దేశములో మహాత్ముడు సత్యాగ్రహ మహోద్యమం ద్వారా విజయాన్ని సాధించిపెట్టారు అదే పంథాలో ఆయన మనుమడు దక్షిణాఫ్రికా ప్రజలకు విజయాన్ని చేకూర్చి పెట్టడం తథ్యం మహాత్ముడు ప్రబోధించిన అహింసా సత్యాదిపరమ ధర్మాలు దక్షిణాఫ్రికా ప్రజలహృదయాలను ఆవరించి మహోజ్వల చైతన్యాన్ని ప్రసాదించినై

మహాత్ముడు, జవహర్‌లాల్ నెహ్రూను తనకు వారసుడుగా పేర్కొనటంలో ఎంతో దూరదృష్టినీ విజ్ఞతనూ ప్రదర్శించారు నెహ్రూ జాతీయ అంతర్జాతీయ రంగాలలో, మహాత్ముడు పరమాశయమైన శాంతి ధర్మమార్గాను వర్తియై ప్రవర్తించుచున్నారు అంతర్జాతీయ సమస్యలన్నిటికి యుద్ధమే పరిష్కారమార్గమనుకునే అజ్ఞానులందరకూ, ఆయన మాటలు ఎంతో కటువుగా వున్నా నెహ్రూ తన శాంతిసందేశాను విస్పష్టంగా కూడా పలుకాట్టే నాటుతున్నారు ప్రపంచశాంతికి భంగకరంగా ప్రపంచ రాజ్యాల మధ్య నెలకొన

(రెండవ పేజీ చూడుడు)

మన రాష్ట్రంలో కమ్యూనిటీ ప్రాజెక్టులు

అక్టోబరు 2 తేదీన గాంధీ జయంతి పర్వదినమున రాష్ట్రంలో కమ్యూనిటీ ప్రాజెక్టుల ప్రారంభోత్సవం జరుగుతుంది.

ఈ రాష్ట్రమునకు కేటాయించిన అరుదూరలో కంఅర్బన్ కమ్యూనిటీ ప్రాజక్టుల నిర్వహణకు ఈ క్రింది ప్రాంతాలను ఎంచారు.

(1) కె. సి. కెనాల్ ప్రాంతం: కడప, కర్నూలు జిల్లాలు (కడపజిల్లాలో కడప, పొద్దుటూరు, జమ్మల మడుగు భాగాలు, కర్నూలు జిల్లాలోని కర్నూలు శిర్వేలు, నంద్యాల, నందికొట్కూరు, కోయిలకుంట్ల భాగాలు) 2 తూర్పు గోదావరి జిల్లా-కాకినాడ రామచంద్రపురం పెద్దాపురం, పిఠాపురం తాలూకాలు (3) లోయరు భవానీ ప్రాజక్టు-కోయంబత్తూరు, తిరుచిరాపల్లి జిల్లాలు (కోయంబత్తూరు జిల్లాలో గోబిచెట్టి పాలెం ఈరోడ్, భవాని, ధారాపురం తిరుచిరాపల్లి జిల్లాలోని కరూరు తాలూకా మూడుగ్రామాలు) (4) సులంపుజా ప్రాజక్టు-మలబార్ జిల్లా పాలఘాట్ తాలూకా (5) పెరియార్ ప్రాజక్టు మధురజిల్లా-సలకొట్టయి. మధుర, మేలూరు తాలూకాల్లోని భాగాలు (6) దక్షిణ కెనరా జిల్లా—కార్కల్, మెంగుళూరు, తాలూకాలు, కుందాపూర్ తాలూకాలోని కొన్ని భాగాలు.

800 గ్రామాలు 2 లక్షల జనాభాగల ప్రతి ప్రాజక్టు ఏరియాను మూడు డెవలప్‌మెంటు బ్లాకుక్రింద సుమారు పంద గ్రామాలు వుండేటట్లు విభజించవలసి ఉండింది. స్కీము ప్రారంభమైన తొలిదాది మొదటి మూడు సంవత్సరములలో ఏటేటా ఒక్కొక్క బ్లాకును అభివృద్ధి చేయదలచారు

సాధ్యమైనంత స్వల్ప కాలంలో వ్యవసాయోత్పత్తి పెరిగి ఖర్చుకు తగిన ప్రతిఫలం వచ్చేందుకు వీలుగ ఇరిగేషన్ పౌకర్యాలు, వర్షపాతమును దృష్టిలోనికి తీసుకొని ఈ ఆరు ప్రాజక్టులకు అట్టి ప్రాంతములనే నిర్ణయించారు.

స్థానికప్రజల సహకారంతో ముఖ్యంగ ఆహారోత్పత్తిని అధికం చేయుట ఈ ప్రాజక్టుల నిర్వహణకు యొక్క ప్రధాన ఉద్దేశ్యం. అదేగాక పశుసంపద పరిశోధనలు, ప్రజారోగ్యము, విద్య, వ్యవసాయ విస్తరణ, వైద్యసేవ మొదలగు సమాజ వికాస కార్యక్రమం ఏకోన్ముఖంగ జరుగుటకు కూడా ఈ ప్రాజక్టులు ఉద్దేశించి బడ్డాయి

కమ్యూనిటీ ప్రాజక్టుక్రింద జరిగే కార్యక్రమమును స్థూలంగ ఈ విధంగ విభజించవచ్చును వ్యవసాయం తత్సంబంధమైన ఇతర విషయాలు; రాకపోకలు, విద్య, ప్రజారోగ్యము, ఉపవృత్తులు, గృహవసతి, శిక్షణ, సమాజసేవ.

ఇంతవరకు ఈ కార్యక్రమంక్రింద ప్రాజక్టులనువిర్వహించవలసిన ప్రాజక్టు ఎగ్జిక్యుటివు ఆఫీసర్లు, అసిస్టెంటు ప్రాజక్టు ఆఫీసర్ల నియామకం జరిగింది. ప్రాజక్టులను నడుపుటకు అవసరమైన సాంకేతిక సిబ్బంది, గ్రామ కార్యకర్తలు, పర్యవేక్షకుల నియామకం జరుగుతోంది పని ప్రారంభించుటకు వెంటనే కావలసిన గ్రామ కార్యకర్తలు పర్యవేక్షకులను వ్యవసాయ శాఖ సిద్ధంచేయుచుంది తీసుకుంటాగ. ప్రాజక్టుక్రింద పనిచేయుటకు అన్ఫర్టియిజు చేసి చేర్చుకొనేవారికి శిక్షణ ఇచ్చుటకు శిక్షణ కేంద్రాల ఏర్పాటు జరుగుతోంది ప్రాజక్టు ఏరియాలో చేర్చబడిన గ్రామాలన్నిటికి ప్రాథమిక సర్వే పూర్తి అయింది.

ఈ క్రిందివారు ప్రాజక్టు స్పెషల్ ఆఫీసర్లుగ నియమించబడ్డారు

(1) శ్రీ మాగంటి బాపిరెడ్డి—నాగుర్లపోట, తూర్పుగోదావరి (2) శ్రీ యస్. ఎస్. కందావారి-పంద్యాల, కె సి కెనాల్ ఏరియా, (3) శ్రీ ఎన్ కృష్ణస్వామి-ఈరోడ్, లోయర్ భవానీప్రాజక్టు (4) శ్రీ యం. జి. నాలసుబ్రహ్మణ్యం-పాలమాట్, మలంపుజా ప్రాజక్టు (5) శ్రీ జి సింహాద్రి-పెంగుర్రు, నెల్లూరుజిల్లా (6) డా శ్రీమతి సౌందరం రామచంద్రన్-మధురి, సుగారజిల్లా

అక్టోబరు 2 తేదీ గాంధిజయంతి నాడు సామర్లకోటలో తూర్పుగోదావరి ప్రాజక్టుకు గ్రామాభివృద్ధిమంత్రి శ్రీ పట్టాభిరామారావు పంద్యాలలో శ్రీ సి కెనాల్ ప్రాజక్టుకు సహకార మంత్రి శ్రీ యస్ వి రంగారెడ్డి గార్లు ప్రారంభోత్సవం జరుపుతారు

భారతగ్రామాలస్వరూపాన్నే మార్చివేసే కమ్యూనిటీ ప్రాజెక్టులు

55 కేంద్రాలలో నేడే ప్రారంభం

నేడు భారత రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ దేశం అంతటా ప్రస్తుతం తలపెట్టిన కమ్యూనిటీ అభివృద్ధికోశాలను ప్రారంభిస్తారు. ఇతరదేశాల ప్రత్యేక ప్రత్యేక కేంద్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రులు, వారు లేకపోతే, వారిస్థానాలలోవున్న మంత్రులు ప్రారంభిస్తారు

ఇంతవరకు ప్రభుత్వం నిర్ప్రత్యేక వికాస కేంద్రాలను లేక ప్రాజక్టులను ఆమోదించింది ఇందులో ప్రతిఒక్క కేంద్రంలోను ఒకొక్క కోశంతక్కువ కాకుండా మొత్తం 75 వికాసకోశాల్లో అక్కడ పని ప్రారంభం అవుతుంది ఈ 55 ప్రాజక్టు గ్రామములు కలిసి మొత్తం 18644 గ్రామాల్లో 26950 చ॥ మైళ్లభూమిలో ప్రస్తరిల్లి వున్నాయి పార్టు 'ఏ' రాష్ట్రాలలో 38 కేంద్రాలు నాలుగు అభివృద్ధికోశాలుప్రస్తావనుమీదాన్ని పొందాయి. వీటిలో ప్రస్తరించడంలో 13000 గ్రామములకు, 10,44 లక్షల జనాభాకు, 17000 చ॥ మైళ్లభూమికి అభివృద్ధి చేకూర్చడం పరాయణంగా గ్రహించ బడింది పార్టు 'బి' రాష్ట్రాలకు 9 ప్రాజక్టులను కేటాయించారు 8 అభివృద్ధికోశాలను నిర్మయించారు ఈపని 2967 గ్రామాల్లో జరుగుతుంది నిటబడ్డ 29 లక్షల భూమిప్రశాల్యం 5974 చ॥ మైళ్లు, 'సి' పార్టు రాష్ట్రాలలో హిమాచల్ ప్రదేశ్‌కు ఒక ప్రాజక్టు, భోపాల్‌కు ఒక ప్రాజక్టు కేటాయించారు తెక్కన అన్ని 'సి' పార్టు ప్రాంతాలకు మొత్తం 9 అభివృద్ధి కోశాలను కేటాయించారు మొత్తం 2F22 గ్రామములు నీటిక్రిందకు వస్తాయి నీటిబడ్డ 14 లక్షల 20 వేల ప్రశాల్యం 3500 చ॥ మైళ్లు

రాష్ట్రం వారీగా ఈ వికాస కేంద్రాలను, వికాస కోశాలను ప్రస్తరించిన విధం ఇది అస్సాంకు 2 8 వికాసకోశాలు ప్రాజక్టు కేంద్రాలు 2 వికాస కోశాలు 1088 గ్రామాల్లో అమలు జరుగుతాయి అక్టోబరు 2 నే ప్రారంభం అవుతాయి 2 వికాస కోశాల్లో పని ప్రారంభం అవుతుంది బీహారుకు నాలుగు వికాస కేంద్రాలు కేటాయింపు అయినాయి ఒక దీనికోశం ఇస్తారు మొత్తం 2251 గ్రామములు నీటక్రిందకు వస్తాయి అక్టోబరు 2 నేదీనాడు 5 వికాసకోశాల్లో పని ప్రారంభం అవుతుంది బొంబాయి రాష్ట్రానికి కూడా బీహారులాగ కేటాయించి, అన్నిగ్రామములూత్రం ఇచ్చట నీటి క్రిందకు రావడంలేదు బొంబాయిలో 1252 గ్రామాల్లోనే ఇవి అమలుజరుగుతాయి అక్టోబరు 2 న బీహారులోలాగ 5 కోశాల్లో పని ప్రారంభం అవుతుంది మద్రాసు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఆరు, తొమ్మిది ప్రాజక్టు ప్రాంతాలను కేటాయించారు మద్రాసులో 1453 గ్రామాల్లోను, ఆంధ్రప్రదేశ్‌లో 2102 గ్రామాల్లోనుఇవి అమలు జరుగుతాయి. అక్టోబరు 2 న కేంద్రానికి ఒక కోశం చొప్పున యీ రెండు రాష్ట్రాల్లోను మొత్తం 12 కోశాలలో పనిప్రారంభం అవుతుంది పోతే మధ్యప్రదేశ్‌కు నాలుగుప్రాజక్టులు, బరిస్సాకు 3 ప్రాజక్టులు కేటాయించారు. పశ్చిమ బెంగాలు, మైసూర్, బిహార్, వింధ్యప్రదేశ్, ఢిల్లీ, త్రిపురాప్రాంతాలకుఒక్కొక్కదానికి ఒక్కొక్క వికాసకోశం చొప్పున 8 వికాసకోశాలు కేటాయింపు అయినాయి

ఇక ఈ అన్నింటిలో అయిదు చిక్కు సమాజ వికాసకృషి అంతా మూడు సంవత్సరాల్లో పూర్తికావాలి ఇందుకుగాను 38 కోట్ల 33 లక్షల రూపాయలూ కూడా సహాయం చేసేందుకు ఒక పథకం చేసేందుకు ప్రభుత్వంవారు ఒక కమిటీని ఏర్పాటుచేస్తారు అట్లాగే కమ్యూనిటీప్రాజక్టు పాలకవర్గానికి ఈ ప్రాజెక్టుల నిర్వహణలో సహాయం చేసేందుకు ప్రభుత్వంవారు ఒక కమిటీని ఏర్పాటుచేస్తారు అట్లాగే ఈ ప్రాజెక్టులు నిర్వహణలో సహాయం చేసేందుకు ప్రభుత్వంవారు ఒక కమిటీని ఏర్పాటుచేస్తారు అట్లాగే కమ్యూనిటీప్రాజక్టు పాలకవర్గానికి ఈ ప్రాజెక్టుల నిర్వహణలో సహాయం చేసేందుకు ప్రభుత్వంవారు ఒక కమిటీని ఏర్పాటుచేస్తారు అట్లాగే ఈ ప్రాజెక్టులు

గంటల పంచాంగం

నందన సం॥ ఆశ్వయుజ శు॥ చతుర్దశి 1952 సం॥ అక్టోబరు 2 గురువారం
సు॥ చతుర్దశి రా 8-48 పూర్వా సా 7-36
సర్వం తె 4-8 ల 5-55 కు
శు॥ పూర్తిరు అక్టోబరు 8 శుక్రవారం
బం॥ పూర్తిరు సా 5-48 ఉ సా 5-11
సర్వం తె 4-11 ల 5-39 కు

ఆంధ్రపత్రిక

ఒకటేయది యొకరిందిన పరిపరి
యుత్రియము తక్కి మనంబన కగి జా
పాడుంబ నమ్రపేయనునికి కరాయినను
పరమధర్మపథమం కెల్లన్ (మహాభారతము)

నందన సం॥ ఆశ్వయుజ శు॥ చతుర్దశి
గురువారం

"అక్టోబరు 2"

జనవరి 26, ఆగస్టు 15, అక్టోబరు 2 మనకు పండగ రోజులు నాలుగు దశాబ్దాలుగా భారతీయులు ఏదేశంలో వున్నా 'అక్టోబరు 2' ఉత్సవాన్ని సమధిక ఉత్సాహంతో జరుపుతున్నారు 1947 ఆగస్టు 15 నుంచీ ఈ 'జాతి జనకుని జన్మదిన ఉత్సవాన్ని' ఉత్సాహంతోనేగాక, అత్యంతవైభవంగా కూడా జరుపుతున్నాం

ఆనాడు అఖండ సూత్రయజ్ఞాలు జరుగుతున్నవి వాడవాడను సభలు జరిపి, మహాత్ముని బోధలను మననం చేసుకుంటున్నాం గాంధిజీ చూపిన మార్గాన్ని అనుసరించి ఆయన కలలుకన్న నవభారత నిర్మాణానికి కృషి చేస్తామని ప్రమాణం చేస్తున్నాం ఇప్పటికీ మనం ఆదే స్థితిలో వున్నాం మహాత్ముడు కలగన్న నవభారత నిర్మాణానికి కృషి ప్రారంభింపవలసిన స్థితిలోనే వున్నాం

దేశం స్వాతంత్ర్యాన్ని పొందియిదు సంవత్సరాలైంది స్వతంత్ర భారతంలో నేడు మనం జరుపుతున్న జాతిజనుని జన్మదినోత్సవం అరవది, గాంధిజీ నిర్యాణానంతరం అయిదవది ఈ అయిదు సంవత్సరాల్లో దేశంలో అనేక మార్పులు వచ్చినవి కొన్ని సమస్యలు పరిష్కారమైనవి మరికొన్ని కొత్త సమస్యలు ఉత్పన్నమైనవి.

మొత్తంమీద ప్రజా సామాన్యం స్థితి మాత్రం అయిదేళ్ల క్రితంకంటే నేడు అధ్వాన్నంగా వున్నదని చెప్పక తప్పదు ప్రజల ఆదాయం తగ్గింది ఆహార సమస్య పరిష్కారంకాలేదు నిరుద్యోగ సమస్య రోజు రోజుకు తీవ్రమౌతున్నది గ్రామోద్ధరణకు అయిదేళ్ల క్రితం ప్రారంభమైన కార్యక్రమాలు ఫలోన్ముఖం కాలేదు ప్రభుత్వం మాత్రం అనేక రంగములలో కొత్త కొత్త కార్యక్రమాలను ప్రారంభించింది అన్నింట్నీ సమన్వయంచేసి ప్రథమ పంచవర్ష ప్రణాళికను తయారు చేసింది. ఈ ప్రణాళికలో ప్రజలకు శ్రద్ధ, ఆసక్తి, ఉత్సాహం కల్గిందడానికి భారత సేవక సమాజాన్ని ఏర్పాటుచేశారు దేశ సంపదాభివృద్ధికీ, ప్రజలను కార్యోన్ముఖులను చేయడమే ఈ సమాజం ప్రధాన కర్తవ్యం

మహాత్ముడు భారత జాతీయ కాంగ్రెస్, లోకసేవా సంఘంగా మారాలని సూచించారు భారత సేవా సమాజం ఈలోక సేవాసమాజం నిర్వర్తింపవలసిన పనులనే నిర్వర్తింపవలసి యున్నది అమెరికా ఆర్థిక సహాయంతో, అమెరికా సాంకేతిక నిపుణుల సహకారంతో భారత ప్రభుత్వం దేశం నుత్తంమీద 75 ప్రదేశాలలో నేడు సమాజవికాస కేంద్రాలలో పనిని ప్రారంభిస్తున్నది ఈ ప్రాజెక్టులు పూర్తిఅయితే నేటి గ్రామాల స్వరూపస్వభావాలే పూర్తిగా మారిపోయి మహాత్ముని అభిమతానికి అనుగుణ్యంగా నవభారత నిర్మాణానికి ప్రాతిపదిక ఏర్పడగలదని ఆశింపబడుచున్నది

గాంధిజీ దాదాపు అర్ధశతాబ్దంగా ప్రచారం చేస్తూవచ్చిన నిర్మాణ కార్యక్రమం మించి నేటి ఈ కమ్యూనిటీ ప్రాజెక్టులు గ్రామ పునర్నిర్మాణానికి, ఆర్థిక స్వాతంత్ర్య సాధనకు క్రొత్తమార్గాల నేమి సూచించుటలేదు అయితే గాంధిజీ నిర్మాణ కార్యక్రమం కేవలం అనధికార సంస్థల, సంఘాల కృషిమీదనే ఆధారపడివుంది ఇప్పుడు కమ్యూనిటీ ప్రాజెక్టులకు అమెరికా ఆర్థిక సహాయానికి తోడు భారత ప్రభుత్వ ప్రోద్బలం, అజ్ఞాయితీ వుంది అయినా ఈ కార్యక్రమం జయప్రదం కావడానికి ప్రజల సహకారం పూర్తిగా లభించాలి

పందవర్ష ప్రణాళిక విజయానికి కమ్యూనిటీ ప్రాజెక్టుల సాఫల్యం అత్యంతావశ్యకం కనుక మహాత్ముడు ప్రబోధించిన నిర్మాణ కార్యక్రమంలో సంపూర్ణ విశ్వాసంవుంచి, ఆర్థిక స్వాతంత్ర్య సాధనకు తీవ్రతరకృషికి ఉపక్రమించుటే నేడు ప్రతిభారతీయుడూ చేయవలసినది అహింసా సిద్ధాంతాన్ని, సత్యాగ్రహాన్ని ఆచరించి రాజకీయ స్వాతంత్ర్యాన్ని సంపాదించిన విధంగానే మహాత్ముని నిర్మాణ కార్యక్రమాన్ని అమలు జరిపి ఆర్థిక స్వాతంత్ర్య సాధనకు జీవితాన్ని అంకితం చేయడమే ప్రతి భారతీయుడూ బాపూజీ 85 వ జన్మదినమైన నేడు నిర్వర్తింపవలసిన పవిత్రవిధి

ఆంధ్ర జిల్లాలలో పోస్టులు సౌకర్యాలు

29 అర్బన్ 486 బ్రాంచి, పోస్టాఫీసుల కొత్తగా ఏర్పాటు

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, సెప్టెంబరు 29 యుద్ధానంతర అభివృద్ధి పథకాన్ననుసరించి ఆంధ్ర జిల్లాలలో 29 అర్బన్ పోస్టాఫీసులు, 486 గ్రామాలలో పోస్టాఫీసులు తెరవబడినవని, 1261 గ్రామాలలో ఉత్తరముల బట్వాడా సౌకర్యములు అభివృద్ధిపరచబడినవని, మద్రాసు పోస్టలు సర్వీసు డైరక్టరు శ్రీ దయాల్ గారు యీరోజు ఆంధ్ర పత్రిక విలేఖరితో అన్నారు

మద్రాసు పోస్టలు సర్కిలులో అదనంగా పోస్టలు సర్వీసు డైరెక్టరుగా నియమింపబడిన శ్రీ దయాల్ గారి అధీనంలో మద్రాసు సర్కిలులోని 12 తెలుగు జిల్లాలు ఉంటవి

యీ పన్నెండు జిల్లాలనుండి సంవత్సరానికి 140 లక్షల రూపాయల ఆదాయం వస్తుందని, 100 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని, రోజుకు సగటున 8½ లక్షల ఉత్తరాలు (రిజిస్టరు చెయ్యనివి) పంచబడుతుంటవని తెలియజేశారు

1952-53 సంవత్సరంలో యింతవరకు అన్నితరగతులవీ కలిసి మొత్తం 505 క్రొత్త ఉద్యోగాలు మంజూరు చేయబడినవని అన్నారు

యీ పన్నెండు జిల్లాలకు ప్రత్యేకంగా ఒక పోస్టలు సర్వీసు డైరెక్టరును నియమించినందువల్ల వారి ప్రధాన కార్యస్థానమును ఆంధ్రదేశం మధ్యగా ఉండి, ప్రజలకు, పోస్టలు శాఖలోని ఉద్యోగులకు మేలుగా యుండుటంకి గాబట్టి విజయవాడలో ఏర్పాటుచేయవలసింది గా పోస్టు అండ్ టెలిగ్రాఫ్ సర్కిల్సు యూనియన్ ఆంధ్రశాఖ కార్యదర్శి శ్రీ డి రాములు గారు కోరారు

ఈ విషయం పై అధికారులు నిర్ణయించవలసిన విషయమని శ్రీ దయాల్ గారు అన్నారు.

నల్లగొండజిల్లా సూర్యాపేట చేనేత సహకార సంఘంవారి మహాసభ రాగల 12-వ తేదీ ఆదివారంనాడు ఉదయం స్థానిక 'కృష్ణా టాకీసు' సినిమా హాలులో జరుగనున్నది.

కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు

ఏ పార్టీకీ మెజారిటీ లేదు

73 స్థానాల్లోనూ కాంగ్రెసకు 33 మాత్రమే లభించినవి

మద్రాసు, అక్టోబరు 1: మద్రాసు కార్పొరేషను ఎన్నికలతంతు నిన్నటితో పరిసమాప్తి పొందినది క్రొత్త సభ్యులు నవంబరు 1వ తేదీని పదవులు స్వీకరిస్తారు

ప్రస్తుత కౌన్సిలులో మొత్తం 85 సభ్యులున్నారు మద్రాసు హైకోర్టు ముస్లిములకు క్రైస్తవులకు ఆంగ్లో ఇండియన్లకు ప్రత్యేక స్థానాలు కేటాయించరాదని ఒకసారి తీర్పు ఫలితంగా క్రొత్త కౌన్సిలులో అయిదుగురు ఆల్డర్మెన్‌తోపాటు 26 మంది సభ్యులు మాత్రమే ఉంటారు ఆల్డర్మెన్‌లో గూడా ఒక స్త్రీ ఉండగలదు

మేయరు ప్రభుత్వంతో ఆలోచించి అక్టోబరులో క్రొత్త సభ్యులను యేరోజు సమావేశ పరుస్తారో ఆనాడు ఆల్డర్మెన్ ఎన్నికలు జరుగగలవు

క్రొత్తమేయరు ఎన్నిక నవంబరులో క్రొత్త కౌన్సిలు మొదటిసభలో జరుగుతుంది

క్రొత్త కౌన్సిలులో పార్టీల బలాబలాలు యీవిధంగా ఉంది కాంగ్రెసు 88 స్వతంత్రులు 17 సి జె యఫ్ 8 మదరాసు లేబర్ యూనియన్ కార్మికుల నిమిత్తం ప్రత్యేకింపబడిన స్థానాలను స్థానాలను యూనిటేరియన్ కాంగ్రెస్ పార్టీవారి గెలిచారు షెడ్యూల్డు జాతులకై ప్రత్యేకింపబడిన స్థానాలలో ఒకదానిని కాంగ్రెస్ రెంటిని మదరాసు లేబరు యూనియను మరి రెండింటిని సి జె యఫ్ అభ్యర్థులు గెలిచారు వాటిలో కార్మిక స్థానాలలో రెండు కాంగ్రెసు ఒక లేబరు యూనియను, ఒకటి స్వతంత్ర అభ్యర్థి గెలిచారు టెక్సటైలు కార్మిక యూనియన్ వర్గంలో లేబరు యూనియన్ అభ్యర్థితో పోటీ చేసిన కాంగ్రెసు అభ్యర్థికి ధరావతు పోయింది

ఎన్నికలు వాలుగు ఘట్టాలక్రింద జరిగాయి మొత్తం 575144 ఓటర్లలో దాదాపు 50% పోలుచేశారు పై ఓటర్లలో 89301 మంది షెడ్యూలుజాతుల వారు

పై ఎన్నికలలో 100 పైగా స్వతంత్రులు, 64 కాంగ్రెసు వాదులు, 32 సి జె యఫ్ ప్రజాసోషలిస్టులు 18 మదరాసు లేబరు యూనియన్ వారు 10 మంది పోటీచేశారు ప్రజాసోషలిస్టుల అభ్యర్థు లెవరూ గెలువలేదు.

ప్రస్తుత కౌన్సిలులో సభ్యులై ఎన్నికలలో పోటీచేసినవారిలో 26 గురు ఓడిపోయారు 28 మంది తమ స్థానాలను నిలుపుకోగలిగారు

సుమారు 2½ లక్షల ఓటర్లకు పైగా లెక్కపెట్టే పనిని కమిషనరు శ్రీ కె నరసింహంగారు ఒకవారం రోజులలో అర్థరాత్రి చేశారు. రివిన్యూ ఆఫీసరు శ్రీ జి మునుస్వామి చెట్టిగారు ఆయన సిబ్బంది యీ కార్యములో కమిషనరుకు తోడ్పడ్డారు

మిగిలిన ఫలితాలు

డివిజన్ 26 (పెరియమెట్) స్వతంత్ర

శ్రీ యం సుందరరాజ్ (షె జా)(స్వ)	2365
శ్రీ కె మదనగోపాల్ (కాం)	1415
శ్రీ వి జగన్నాథ్ (స్వ)	1341
శ్రీ వి రంగనాథనాయుడు (స్వ)	1082
శ్రీ కె గోపాల్ చెట్టి (స్వ)	508
శ్రీ ఆర్ సంబంగం (స్వ)	370
శ్రీ ఏ వినాయకమూర్తి (స్వ)	80
చెల్లనివి	18
మొత్తం	7044

శ్రీ యం సుందరరాజ్ (షె జా) (స్వ) ఎన్నికైనారు కడపటి సమాచారం ధరావతు కోల్పోయారు.

డివిజన్ 38 (పుదుప్పాక్కం) (స్వతంత్ర)

అహ్మద్ మొహిద్దీన్ బిజాపురి (స్వ) ప్రస్తుత సభ్యుడు	4367
శ్రీ కె యస్ బాలకృష్ణపిళ్లై (స్వ)	1865
	5282

అహ్మద్ మొహిద్దీన్ బిజాపురిగారు (స్వ) ఎన్నికైనారు ఈ డివిజనులో కాంగ్రెస్ పార్టీవారు అభ్యర్థిని నిలుపలేదు

డివిజన్ 39 (తిరువట్టేశ్వరన్ పేట) (స్వతంత్ర)

శ్రీ కె యం దౌలత్ రావ్ (స్వ)	3138
అబ్దుల్ హమీద్ ఖాన్ (కాం) ప్రస్తుత సభ్యుడు	2445
సూలూరా (స్వ)	393
శ్రీ దళవాయి వాయిదు (ప్ర పో)	89
	6065

శ్రీ కె యం దౌలత్ రావ్ (స్వ) ఎన్నికైనారు కడపటి యిద్దరు అభ్యర్థులకు ధరావతు పోయింది

శ్రీ జయప్రకాశ్

బొంబాయి, సెప్టెంబరు 30 అఖిలభారత తంతిశాఖ పనివారి యూనియను అధ్యక్షుడు పదవిని నేను స్వీకరించను అని పోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడు 'హోస్టుమెన్' అనే పచిత్ర పత్రికను ప్రారంభిస్తూ ప్రకటించారు నాలుగేండ్లనుండి శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గారు ఈ సంఘ అధ్యక్షులుగా నున్నారు

సంస్థానం, చేనేత సహకార సంఘానికి రు 10 లక్షల అప్పు

హైదరాబాద్ ప్రభుత్వ మంజూరు: చేనేత వారిపట్ల ముఖ్యమంత్రి సానుభూతి

హైదరాబాదు, సెప్టెంబరు 30 నూలు విరివిగా కొని, దూరప్రదేశాలకు పోతైయున్న చేనేతకారులకు పంచి, వారి కింతగడి కల్పించుటకై హైదరాబాదు చేనేత కేంద్ర సహకార సంఘానికి 10 లక్షల రూపాయలు అప్పు ఇచ్చుటకు సంస్థాన ప్రభుత్వం నిశ్చయించుకొన్నట్లు ముఖ్యమంత్రి రామకృష్ణరావుగారు నేతిక్కడ ఉద్ఘాటించారు

ప్రతాపగిర్జీ కోఠీలో నేటి ఉదయం జరిగిన ఈకేంద్ర సహకారసంఘ తృతీయవార్షిక సభలో ప్రసంగిస్తూ, ఈ అప్పు మొత్తంలో 8 లక్షలు వెంటనే ఇస్తామని, మిగిలింది మీమీద మీ దక్రమంగా ఇస్తామనీ రామకృష్ణరావుగారు చెప్పారు

ఈసంఘానికి ప్రభుత్వం ఇదివరకే 12 లక్షల రూ॥ లదాకా పాయం చేసింది కాని, తమ డబ్బంతా పరిక్రమలో నిలబడిపోయిందనీ, క్రొత్తగా నూలు కొనడానికి డబ్బులేదనీ, అప్పుగా 86 లక్షల రూ॥ లిచ్చి ఆదుకొమ్మనీ సంఘంవారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకొన్నారు ప్రభుత్వంవారు అవసరమైన సాయం చెయకపోతే పత్యాగ్రహం చేయడానికి కూడా సంఘంవారు నిశ్చయించుకొని యుండినారు

సత్యాగ్రహాలు గాని, ప్రతికూల ప్రదర్శనాలుగాని తమ అసలు సమస్యలను పరిష్కరించి పోవనీ, పరిస్థితులను అర్థంచేసుకొని అధికారులతో మంచి చెడ్డా చర్చించుకొని సంప్రతింపులు జరిగితే ఏదైనా ఫలముంటుందని గాని ఇట్టివాటివల్ల ఏమీజరగదనీ, ప్రభుత్వానికి కూడ ఏవో ఆర్థిక పరిమితులున్నాయనీ, ఏకో కొంతమటుకే ప్రభుత్వం వారు చేనేతవారికి సాయం చేయగలరనీ, ఈ పరిక్రమదారులు తమ కార్యమైద తాము నిలబడానికి పాటుపడాలిగాని ఎల్లకాలమూ ప్రభుత్వం సాయానికి ఎదురుచూస్తుండరాదనీ, స్వాతంత్ర్యోద్యమ సమయంలో పట్టుపడిన ఆంక్షల అలవాట్లను వదలుకోవాలనీ, సంకటులను కాంతియారంగా చెప్పకోవడం నేర్చుకోవాలనీ, ఇరుకు దృక్పథాలను గూడా కాస్త గమనించాలనీ రామకృష్ణరావుగారు గట్టిగా హెచ్చరించారు చేనేత పరిక్రమ సంస్థానంలో ఎంత ముఖ్యమైందీ తాము ఎరగుదుమని, చేనేతవారికి సాయం చేయడంలో ప్రభుత్వం పదాక్రక్రాలుకై యున్నదనీ కూడా ఆయన చెప్పారు

ప్రజా కాంగ్రెసు అధ్యక్షుడు స్వామి రామానందతీర్థగారు మాట్లాడుతూ, జనాభాలో పెద్ద పద్దుగల ప్రజలకు ప్రధానమైన బ్రదుకుదెరువు ఈ రీతిగా కుప్పకూలిపోతే దేశంలో అరాచక మేర్పడుతుందనీ, తుదాధ్రులు తప్పక తప్పుదారినిపడి సంఘ విద్రోహుల చేతుల్లో పడిపోవడం సంభవిస్తుందనీ, కాబట్టి ప్రజల అవసరాలు తీరేటట్టు చూడడం ధర్మమనీ చెప్పారు

ఈ సభకు యల్ బి కొండా (యం యల్ ఏ) గారు అధ్యక్షత వహించారు కేంద్ర సహకార యూనియన్ అధ్యక్షుడు మాధవరావు అవ్వారీగారు జాతీయ పతాకను యెగురవేశారు కార్యదర్శి వందన సమర్పణంతో సభ ముగిసింది. (స్వ వి)

కాయకష్టంలోని ఘనత

సికిందరాబాదువద్ద ప్రత్యక్ష ప్రదర్శనలు

సికిందరాబాదు, సెప్టెంబరు 30 సికిందరాబాదు పరిసరాల్లోని నాలెడు గ్రామంలో నేటెదినం ఒక విచిత్ర ప్రదర్శనం జరిగింది వొట్లువంచి పని పాటులు చేసినంతమాత్రాన మర్యాద కేమీ భంగం రాదనీ, కాయకష్టంలో ఎంతో ఘనత ఉన్నదనీ ఈప్రదర్శనం ప్రత్యక్షంగా నిరూపించింది అభివృద్ధి ప్రణాళికల కమిషనరు జహీర్ అహ్మద్ గారి నాయకత్వం క్రింద స్థానిక ప్రజలూ గ్రామ సేవకులూ కొందరు కలిసి గువపాలూ, గడ్డపారలూ, చీపురుకట్టలూ వగైరా తీసుకు వెళ్లి స్వయంగా గ్రామంలోని వీధులనూ, మురుగుకాల్వలనూ చక్కగా శుభ్రంచేశారు

శుభ్రంగా ముస్తాబైన పెద్దమనుష్యులు ఇంటి పాకీపనికి స్వయంగా పూనుకోవడం చూచి, తమకున్ను ఉత్సాహోద్రేకాలు పుట్టుకొనినిరాగా, పల్లెజనంకూడ పలువురు పిల్లాజెల్లాతో వచ్చి, ఆ గ్రామపారిశుద్ధ్యకార్యంలో తమున్ను తమకుతాము దిగి, ఆ పెద్దలతోపాటుగా పనిచేసి సాయంత్రం మునిమాపులోపల ఊరంతా శుభ్రంచేసి వేశారు

హైదరాబాదుకు 15 మైళ్లదూరాన ఉన్న కిషాపురం గ్రామంలోనూ ఇలాటి ప్రదర్శనం జరిగింది

ఇటువంటి గ్రామాద్ధరణ కార్యక్రమాలలో ఆరితేరిన అమెరికన్ ప్రముఖుడు వాకరూ, ఆయనతో పాటు ప్రస్తుతం ఇక్కడే ఉంటున్న మరి యిద్దరు అమెరికన్లూ ఈ గ్రామాలకు వచ్చి ఆ గ్రామపారిశుద్ధ్య కార్యక్రమాలలో తమున్ను యథాశక్తి తింగా పాలొన్నారు

కొలవు రోజుల్లో పల్లెలకు వచ్చి, రోడ్లు వేయడం చెరువులు తవ్వడం వగైరా పనులలో గ్రామస్థులకు యథాశక్తి తోడ్పడవలసిందిగా జహీర్ అహ్మద్ కళాశాల విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు విద్యార్థులున్ను ఈ ఉద్యమానికి గానే చెయ్యి యిస్తారు

ప్రధానమంత్రికి హోసపేటలో పౌరసన్మానం

(స్వకీయ విలేఖరి)

హోసపేట, సెప్టెంబర్ 29 ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ మాంపిశిధిలాల సందర్శనానంతరం తుంగభద్ర వచ్చారు పురపాలక సంఘం వారు వారికి పౌరసన్మానం చేశారు తుంగభద్ర ఎగువప్రాంతాలకు తగిన సంతోషాన్ని పొందడానికి పౌకర్యాలు ఏర్పాటుచేసి, ఎగువకాలువ స్కీమును పంచవర్షప్రణాళికలో చేర్చాలనీ, ఈ పట్టణ పరిసర ప్రాంతాలకు పారుదల పౌకర్యాలు కలిగించాలనీ సమర్పిత పత్రంలో కోరారు ప్రాజెక్టు నిర్మాణం పూర్తిఅయాక ప్రాజెక్టు నిర్మాణానికై ఏర్పాటైన ధనాలు, పరికరాలు తదితర ఎగువపాయాలను మంచి పాంకేతిక శిక్షణాలయానికి వినియోగించాలనీ, ఈ ప్రాంతంలో ఇనుము, మాంగనీసు విరివిగా లభిస్తాయి కావున స్థాపింపతలపెట్టిన ఇనుము ఉక్కు ఫాక్టరీని ఇక్కడ ఏర్పాటు చేయించాలనీ కూడా కోరారు బళ్ళారిజిల్లా పడమట తాలూకాలు దుర్భిక్షానికి గురి అయినాయనీ, తుంగభద్ర ప్రాజెక్టువల్ల వాటికేమీ ఉపయోగం వుండదనీ, కనుక 70 లక్షల ఖర్చుతో కి పేల ఎకరాలను పొదులోకి తీసుకు రాగల మూల్య ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకోవాలనికూడా కోరారు

ప్రధానమంత్రి ఉచితరీతిని ప్రత్యుత్తర మిచ్చారు

హంపి శిధిలాల సందర్శన సందర్భంలో ప్రధానమంత్రి విజయనగర సామ్రాజ్య వైభవాన్ని ఆకాలపు కళా కౌశలాలనూ శౌర్యాన్ని ఈనాటికీ ఎన్నుల కుకడుతున్న పద్మమహల్ లోఉపాహారం విందు ఆరగించారు అక్కడినుంచి ఈ పూరుపస్తూండగా దారిపొడుగునా వేలాది జనం హెలాదర్శనం చేసుకొని సంతుష్టాంతరంగులైనారు స్థానిక హైస్కూలు మైదానంలో బహిరంగసభే జరుగుతుందని వేలాదిజనం కూడారు గాని అది జరగలేదు ప్రధాన మంత్రి దర్శనభాగ్యం మాత్రం వారికి లభించింది ప్రధాన మంత్రి హంపి నుండి తిరిగి వచ్చేవరకూ రోడ్డు పొడుగునా పోలీసు బందోబస్తు వుండుటవల్లా, జన సమూహాలు చేరివుండటంవల్లా విజయుడ కమిషనరుగారి సందర్శనంలో స్థానిక దేవతా విగ్రహాలను కమిషనరుగారు తీసుకు పల్లకీలో వేయలేదు

ప్రధానమంత్రి నేటి వుదయం మునీరాబాదులో బహిరంగసభలో ఉపన్యసించారు 15 లేక 20 వేలమంది ప్రజలచ్చారు ముందు నెహ్రూ 'మీలో ఎంతమంది కి హిందీ అర్థమవుతుందో చేతులెత్తండి' అన్నారు దాదాపు అందరూ చేతులు ఎత్తగా చాలా సంతోషం అని ఉపన్యాసానికి ఉపక్రమించారు. దాదాపు 45 నిమిషాలు విజయనగర సామ్రాజ్య వైభవాన్ని గురించీ, తుంగభద్రా ప్రాజెక్టు నిర్మాణం తిరుపతోగాలను గురించీ ప్రసంగించారు

నగరంలో గాంధీజయంతి ఉత్సవాలు

మద్రాసు, అక్టోబరు 1 అక్టోబరు 2 వ తేదీ ఉదయం 7 గంటలకు గాంధీ జయంత్యుత్సవం కొత్వాల్ బజారులో మద్రాసు ముఖ్యమంత్రి చక్రవర్తి రాజగోపాలాచారిగారి అధ్యక్షతన జరుగుతుంది

ఆంధ్ర సంఘము పెరంబూరు

పై సంఘము, శ్రీ వేంకట రమణ తెలుగు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిబృందము యాజమాన్యమున, 2-10-52 గురువారం సాయంకాలము 5-30 గం॥లకు సం 72 పటేలురోడ్డు నందు మహాత్మాగాంధీ జన్మదినోత్సవము జరుపబడును

ఆంధ్ర మహిళా సభ

ఆంధ్ర మహిళాసభలో 3 వ తేదీ గురువారం గాంధీ జన్మదినోత్సవం జరుగుతుంది సా 4 లకు సూత్రయజ్ఞము 5 లకు జాతీయగీతములు, 5-30 లకు శ్రీ క్రొత్త రఘురామయ్య, యం పి శ్రీ తెన్నేటి విశ్వనాథం యం ఎల్ ఏ భారత్ సేవక్ సమాజ్ కమ్యూనిటీ ప్రాజక్టులు గురించి ఉపన్యసిస్తారు శ్రీమతి జాన్సీ సీతామహాలక్ష్మమ్మ ఎం ఎల్ సి అధ్యక్షత వహిస్తారు

జంతు ప్రదర్శనము

జీవకారుణ్య సంఘంవారు రేపు 3వ తేదీని మధ్యాహ్నం 3 నుండి 5 గంటవరకు యస్ ఐ ఏ ఏ ఆవరణయందు జంతువుల ప్రదర్శనము జరుపనలరు పోటీలలో ఉత్తమమైన జంతువులనిపించుకొనేవాటికి వ్యా॥ యస్ పోసుసుందరంగారు బహుమతులు పంచిపెట్టారు

చేయడం మొదలైన పనులలో గ్రామస్థులకు యథాశక్తి తోడ్పడవలసిందిగా జహీర్ అహ్మద్ కళాశాల విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు విద్యార్థులున్ను ఈ ఉద్యమానికి గానే చెయ్యి యిస్తారు

ఛార్టర్డ్ అకౌంటెంట్ల ఇబ్బందులు

సానుభూతితో పరిశీలింపవలెనని ముఖ్యమంత్రి హామీ

మదరాసు, సెప్టెంబరు 30 "ప్రస్తుతం ఛార్టర్డు అకౌంటెంట్లకు ప్రభుత్వంలో ఉన్నతపదవులు లభించకపోవచ్చును కాలక్రమేణా వారికి కూడ గిరాకీ రాగలదు యిది భవిష్యద్విషయం ధర్మదాయాలు, మఠాలు, దేవాలయాలు, విద్యాసంస్థల లెక్కలు తనిఖీకి ఛార్టర్డు అకౌంటెంట్లను ఎంతవరకు వినియోగించవచ్చునో నేను, ఆర్థిక మంత్రి పరిశీలించగలము" అని ముఖ్య మంత్రి అన్నారు

ముఖ్య మంత్రి శ్రీ సి రాజగోపాలాచారి ఛార్టర్డు అకౌంటెంట్ల సంస్థ తాలూకు మదరాసు ప్రాంతీయ కమిటీ ప్రథమ వార్షికోత్సవమును నేటి మధ్యాహ్నం గోఖేల్‌హాల్లో ప్రారంభించారు ఆర్థిక మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యంకూడ వచ్చారు

మదరాసు ప్రాంతీయసంఘ చైర్మన్ శ్రీ టి ఎస్ శాస్త్రిగారు ముఖ్యమంత్రికి స్వాగతమిస్తూ దేశ స్వాతంత్ర్యంతోపాటు అకౌంటెంట్ల వృత్తికి 1949 ఆగస్టు 15వ స్వాతంత్ర్యం లభించిందని అన్నారు శైశవావస్థలోనున్న యీ సంస్థ వృత్తిలో నిజాయితీ, శుద్ధప్రవర్తన నిలబెట్టుటకు, పభ్యులక్రమశిక్షణలో వుంచుటకు అహర్నిశము కృషి చేస్తున్నది మీ ఆశీర్వచనబలంతో మాకు ఇతర దేశాలలో ఈ వృత్తివారికివున్న పౌకర్యాలు మాకు కూడ లభించగలవని ఆశిస్తున్నాను "మాకు కొన్ని ఇబ్బందులున్నాయి అందులవల్ల మా వృత్తి దెబ్బతింటోంది ఎంగువలనో, కారణం మాకు తెలియదు. విద్యుత్ సంస్థలు ధర్మదాయాల ఆడిటును మానుండి తీసివేశారు మా ఇబ్బందులుగురించి ఆర్థిక మంత్రికి విన్నవించుకున్నాం వారు సానుభూతితో విని జాగ్రత్త పరిశీలిస్తామని అన్నారు కొంతి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మా వృత్తికి తగిన పరిగణింపు వచ్చేటట్లు చూడవలసిందిగా కోరుతున్నాం అని శ్రీ శాస్త్రిగారు అన్నారు

తరువాత ముఖ్యమంత్రి శ్రీ రాజగోపాలాచారి వార్షికోత్సవమును ప్రారంభిస్తూ ఇట్లన్నారు —

"నాకు మీ అభినందనపత్రములోని విషయాలు ముందుగ తెలిసివుండిన సమాధానం చెప్పుటకు వీలుగవుండేది అందులో పన్నుగురించిన పొగడ్త చాలా వుంది దాంతోపాటు మీ ఇబ్బందులు గురించి కూడ ఉదహరించారు వర్తకవాణిజ్యాలకు అకౌంటెంట్లు చాల ప్రధానం మీరంతా ధర్మమును నిలబెట్టుటకు ఛార్టర్డు అకౌంటెంట్ రూపంలోవున్న కేతు కుక్కలలాంటి వారు లెక్కలు, ఆడిటుగురించి వారు విశేషంగా తెలియదు తెలుసుకోవలసినంత అవసరం కలవాడినికాను 1949 నేను ఢిల్లీలో మీకు ఇచ్చిన విందుగురించి ప్రస్తావించారు ఆ రాత్రి తీర్చుకొనుటకు మీకు మూడేళ్లు తీసుకుండన్నమాట స్వాగత పత్రంలో మీ వృత్తికి సంబంధించిన ఇబ్బందులనేకముగురించి చెప్పారు తిరిగి ప్రభుత్వ ఆడిటరు చేసినా పరాయి ఆడిటరు చేసినా కావలసింది నిజాయితీ ఉండవలసిన లక్షణాలు అందరికీ సమానమే ప్రస్తుతం ఛార్టర్డు అకౌంటెంట్లకు ప్రభుత్వంలో పెద్దపదవులు లభించక పోవచ్చును కాలక్రమేణా మీకు కూడా గిరాకీ రాగలదు అది భవిష్యత్తుకు సంబంధించింది ప్రస్తుతానికి ధర్మాదాయాలు, విద్యా సంస్థలు మొదలగువాని ఆడిటును మీకు ఎంతవరకు అప్పగించ వీలవుతుందో నేను ఆర్థికమంత్రి పరిశీలించేదము దేశంలో పంపదకై రిగినకొలది మీ వృత్తికి గిరాకీ విపరీతమౌతుంది ప్రభుత్వ ఉద్యోగాలు కావాలని కోరుతున్నారు కాని కొంతకాలానికి లాయర్లు, డాక్టర్లవలె మీరుకూడ ప్రభుత్వ ఉద్యోగములను నిరాకరించేస్థితి రాగలదు మీ సంఘమునకు శ్రీ చింతామణి దేశముఖ్, సరహారిరావులాంటివారువలహాలుఇచ్చివున్నారు అంతకుమించి నేను మీకు చెప్పేది ఏమీలేదు మీకు సంఘంలో చాల బాధ్యతవుంది మీరు తలుచుకుంటే వర్తకుల అదృష్టాన్నే తలక్రిందు చేయగలరు కనుక మీరు పరిధులవు మార్గంలో న్యాయబుద్ధితో వ్యవహరించాలి వర్తకులు దుడుకుగారంలో పడికొట్టట్లు మీరు చూడవలసివుంది

ఉపనిషత్‌లలో చెప్పినట్లు నిర్గుయానికి వచ్చేముందు జాగ్రత్తగ పరిశీలించాలి నిస్వార్థపాతంగ వ్యవహరించాలి ధర్మపథం తప్పకూడదు అని చెప్పి వార్షికోత్సవమును ఉపక్రమించారు

కర్నూలులో మరొక కళాశాల ఆవశ్యకత

లక్ష రూ॥ లు విరాళమివ్వటానికి వెంకటరెడ్డిగారి సంసిద్ధత

కర్నూలు, సెప్టెంబర్ 28 ఈ వూళ్ళో ఇంటర్‌కళాశాల ప్రారంభిస్తే తాము ఒక లక్ష రూపాయలు విరాళమివ్వటానికి సిద్ధంగావున్నామని కసిరెడ్డి వెంకటరెడ్డిగారు మంత్రి సంజీవయ్యగారి సమక్షంలో పల్లడించారు ఇక్కడి ఇప్పటివున్న కళాశాలలో సీట్లుదొరకక విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారనీ, మరోకళాశాల అవసరమనీ వారన్నారు. స్వ వి.

కర్నూలు జిల్లాలో క్షామ తీవ్రత

మంత్రి సంజీవయ్యగారికి కాసనసభ్యుని విజ్ఞాపిక

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, సెప్టెంబరు 28 ఈ జిల్లాలో ఖరీఫ్‌పంట కాండవిస్తున్నది ప్రభుత్వం ఈ జిల్లాలను ఖామ ప్రాంతంగా ప్రకటించి వ్యవసాయ కూలీలకు పనులు కల్పించటానికి ఇరిగేషన్ పనులు ప్రారంభించాలి చాక దుకాణాలు విరివిగా ఏర్పాటు చేయాలి జీవ

దక్షిణాఫ్రికా భారతీయ సమస్యా పరిష్కారానికి మధ్యవర్తి

సమితి కార్యదర్శికి భారత, పాకిస్తాన్ ప్రభుత్వాల సూచన

విశ్వరాజ్యసమితి, సెప్టెంబరు 30 భారతీయులపట్ల పాకిస్థానీలపట్ల ద ఆఫ్రికాప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిపై యేర్పడిన తగాదాను మధ్యవర్తి పరిష్కారానికి వదలతాము సిద్ధంగావున్నట్లు ఇండియా పాకిస్థాన్లు సమితి ప్రధాన కార్యదర్శి ట్రిగ్వీలీకి తెలియజేశాయి

ఈ తగాదా విషయం చర్చించడానికి జూడూరాజ్యాల ప్రతినిధులలో కూడిన ఒక రాయబార సంఘాన్ని యేర్పరచాలని గత జనరల్ ఎసెంబ్లీ సమావేశము ఇండియా, పాకిస్తాన్, దక్షిణ ఆఫ్రికాలను ఆదేశించింది ఇట్టి రాయబారసంఘాన్ని యేర్పరచ వీలులేని పక్షమున తమకు రాజ్యాలవారిని ఒక రాయబారిని నియమించవలసిందిగా జనరల్ ఎసెంబ్లీ కోరినది ఇట్టి మధ్యవర్తి నియామకము మీకు అంగీకారమేనా? అని ట్రిగ్వీలీ పాకిస్థాన్ భారత ప్రభుత్వాలను అడిగాడు తమకు అంగీకారమేనని పాకిస్తాను భారతదేశాలు వ్రాతపూర్వకంగా ట్రిగ్వీలీకి తెలియజేశాయని అధికారవర్గాలవారు అన్నారు ద ఆఫ్రికా ప్రభుత్వం యింకా సమాధాన మివ్వలేదు త్వరలో సమాధానం వస్తుందని అధికారులు ఆశిస్తున్నారు.

ఆర్థిక, సాంఘిక రంగాల్లో తమ దేశస్తులపై ద ఆఫ్రికా ప్రభుత్వం విచక్షణ చూపుతున్నదని ఇండియా, పాకిస్తాన్లు ఆరోపణ చేశాయి

ద ఆఫ్రికాజాతి విచక్షణపై సమితి సంస్థల చర్చ

విశ్వరాజ్యసమితి, సెప్టెంబరు 80 విశ్వరాజ్యసమితి తాలూకుమూడు సంస్థలు అనగా, స్వపరిపాలనలేని దేశాల ప్రత్యేకపంఘము, విచక్షణను వారించడానికి యేర్పరచిన ఉపసమితిను, ధర్మకర్తృత్వం క్రింద వున్న దేశాల పరిపాలనము ఏకంచేసిన జనరల్ ఎసెంబ్లీ కమిటీ ద ఆఫ్రికా జాతి విచక్షణ విధానాన్ని గూర్చి చర్చించాయి

వివిధ జాతుల సంబంధాల సమస్యను శ్వేత, శ్వేతేతర దృక్పథమునుండి విచారించరాదని, జాతి విచక్షణను తొలగించడమే పరమాశయంగా వుండాలని మొదటి సంస్థలో పశ్చిమ రాజ్యాల ప్రతినిధులు చెప్పారు ఇరువురశ్చ స్వతంత్రమైన కొన్ని దేశాలలో శ్వేతముఖులపై విచక్షణ చూపుతున్నారని ఈ పశ్చిమ రాజ్యాల ప్రతినిధులు అన్నారు ఆసియా ఖండంలో స్వాతంత్ర్యం పొందిన దేశాలు పొరుగువుల జాతివివక్షతనుం ప్రతీకారంగా శ్వేతముఖులపై జాతివిచక్షణ చూపటంలేదని, తమపై రాజ్యంచేసిన శ్వేతముఖులపై ద్వేషమే ఈ విచక్షణకు కారణమని ఇండోనీసియా ప్రతినిధి అన్నాడు. యుద్ధ సమయంలో తమ దేశాన్ని ఆక్రమించిన జపానీయులపై ఇండోనీసియనులకు గాఢమైన అసూయాలు వున్నాయని, బిలోపియనులపై అసూయాలకు గూడా యిదే కారణమని అతడు అన్నాడు

శ్రీ వి శివరావు

విచక్షణ లేకుండా చేసే రక్షణలు, గ్యారంటీలు భారత రాజ్యాంగ విధానంలో వున్నవనీ, జాతివిచక్షణ సమస్య పరిష్కారమవడానికి కొంతకాలం పట్టినప్పటికీ భారత దేశం అవలంబిస్తున్నమార్గము పరిపక్వమైనదని భారతప్రతినిధి శ్రీ శివరావుగారు అన్నారు

విచక్షణను వివరించే ఉపకమిషను నభలో పోలియట్ ప్రతినిధుడు ఫార్మోసా జాతి విచక్షణను గూర్చి ప్రస్తావించాడు ముఖ్యంగా జాతి విచక్షణ మూపేది ద ఆఫ్రికా ప్రభుత్వ చట్టాలను గూర్చి ఆయన ప్రస్తావించాడు

అడ్మినిస్ట్రేటివ్ యూనియన్సు కమిటీలో జాతి విచక్షణను గూర్చి భారత ప్రతినిధి శ్రీ ఏ డి మణిగారు ప్రస్తావించారు. తూ ఆఫ్రికాలో ధర్మకర్తృత్వం క్రిందవున్న దేశాలలో జీతాల ప్రమాణాలలో భేదాలను గూర్చి వివరిస్తూ ఆయన జాతి విచక్షణను గూర్చి ప్రస్తావించారు

విచక్షణ చూపకపోతే తెల్లజాతి నాశన మవుతుందట

లండన్, సెప్టెంబరు 80 వివిధ జాతులను వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకించే విధానాన్ని విడనాడితే ద ఆఫ్రికాలో శ్వేతజాతి నాశనమవుతుందని దం ఆఫ్రికా ఆర్థిక శాఖామంత్రి నికోలాస్ హోవాంగా చేరుయిక్కడ కెడిటయోన్ పవ్యాసం చేస్తూ అన్నాడు శ్వేతజాతి 300 సంవత్సరాలుగా ద ఆఫ్రికాలో పశ్చిమవాగరికతను నిలబెట్టింది వివిధ జాతులను వివిధప్రాంతాల్లో ప్రత్యేకించే సిద్ధాంతాన్ని విడనాడితే కొద్ది తీరాల్లో దేశము శ్వేతతెరుల రక్షకు లూర్యము వుండేవ అవాగరికతికి మరలుతుంది అని మంత్రి అన్నారు

ఐరోపియన్ల కంపార్టుమెంటులో ఎక్కినందుకు శిక్ష

కేప్‌టౌను మెజిస్ట్రేటు తీర్పు

కేప్‌టౌన్ సెప్టెంబరు 30 ఐరోపియన్లు మాత్రమే కూర్చోవచ్చును అని వ్రాసివున్న కంపార్టుమెంటులో యింకా 30 మంది దేశీయులతో బాటు కూర్చున్న ఆఫ్రికను ఎల్ కోకు జరిమానాగాను స్థానిక మెజిస్ట్రేటు 15 పౌండ్లు జరిమానా లేదా 8 మాసాల కారాగారశిక్ష విధించాడు. ఆఫ్రికన్ పత్రిక వాదించిన కేప్‌టౌను న్యాయవాది పాక్‌ఖాను ఈశిక్షను తప్పించజాలకపోయినాడు ఈనెలలో రెండు పెట్టెలు మాత్రమే వున్నాయి ఒక పెట్టె ఐరోపియనులకు రిజర్వు చేయబడింది మరొకదానిపై రిజర్వు చేసిన గుర్తు లేమీ లేవు, ఇట్టి గుర్తులు వేయకపోవడం పక్షపాతం చూపడము అసమానత్వం చూపడమేగాని అన్యం కాదు అని పాక్‌ఖాన్ వాదించాడు

మేజిస్ట్రేటు తీర్పుచెప్పుతూ రైలు పెట్టెలను రిజర్వుచేసే హక్కు చట్టాల ద్వారా ప్రభుత్వానికి వున్నదని అన్నాడు ఆపిలుకు నోటీసు యివ్వబడింది,

పైకా పరిశ్రమ

కలకత్తా, సెప్టెంబర్ 30 డా॥ ఎం ఎస్ కృష్ణన్‌గారి అధ్యక్షతన అఖిల వ్యాపారనియమ సలహాసంఘం ఈవేళ ఇక్కడ సమావేశమై భారతప్రభుత్వం విదేశాలకు సుంకరకం అధికం యిచ్చు మతులను నిషేధించాలని నిశ్చయించింది.

ధోవతులు, చీరెలధరల కంట్రోలు రద్దు

కేంద్రప్రభుత్వ కొత్తవస్త్ర విధానం

చేనేతపరిశ్రమరక్షణకుగాను నూలుపై మరికొంతకాలం కంట్రోలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30 అక్టోబర్ 1 వ తేదీనుంచి 7 రకాల గుడ్డలపై ధరల కంట్రోలును రద్దుచేస్తూ భారత ప్రభుత్వం నేడు ప్రకటించింది ఈ రకాల సరుకుల పంపిణీ మీదకూడా ఎటువంటి కంట్రోలూ ఉండదు అయితే నూలు ధరల కంట్రోలుమాత్రం యథాప్రకారంగానే ఉంటుంది

ప్రస్తుతం ధరల కంట్రోలును రద్దుచేసిన రకాలు ఇవి. (1) ధోవతులు, చీరెలు (2) టుల్లు, వాయిల్ గుడ్డలు (3) పాప్లిన్‌లు, క్రేప్ గుడ్డలు (4) డ్రిల్ గుడ్డలు (5) మద్రాసుగుడ్డలు (6) దోసుతీగుడ్డలు. (7) పరుపుల గుడ్డలు మొదలైనవి.

ఇతర రకాలన్నిటినీగూడా ధరల కంట్రోలు, పంపిణీ కంట్రోలు వచ్చేటిమోస్తరే ఉంటవి కంట్రోలు ఉన్న రకాల ధరలు 1952 చివరి పాదంలో ప్రస్తుతం ఉన్న స్థాయిలో ఏవిధమయిన మార్పూ లేకుండా ఉండగలవని ప్రభుత్వం పల్లడించింది

కంట్రోలుఉన్న రకాలలో ఉత్పత్తిలో నూటికి 80 వంతుల పరుపును ఇష్టంవచ్చినవారికి అమ్ముకునే సౌకర్యం వస్తుంది

నూలు కంట్రోలు

ఒక గరిష్ఠధరను మించకుండా నూలును చేసేది పరిశ్రమకు సమ్మతి చేయవలసి ఉన్నది కనుక నూలుధరల కంట్రోలుమాత్రం ఎప్పటి మాస్తరే ఉంటుంది ప్రస్తుతపు ధరలే వచ్చే మూడు నెలల వరకు అమల్లో ఉంటవి ఇండియాలో పండిన పత్తితో తయారయే నూలులో సగభాగాన్నీ, విదేశపత్తితో తయారయే నూలునంతటినీ తమ ఇష్టం వచ్చినవారికి అమ్ముకునే సదుపాయం మిల్లులకు ఉంటుంది ఇండియన్ పత్తి నూలులో ఇంతవరకూ మూడోవంతును మాత్రమే మిల్లులవాళ్ళు స్వేచ్ఛగా అమ్ముకోగలుగుతున్నారు

ధోవతుల, చీరెల కంట్రోలు రద్దయినందువల్ల మిల్లులు తమ విడిపల్ మగ్గాలో కనీసం 40%ను ధోవతులు, చీరెల తయారుకు వినియోగించాలన్న నిర్బంధాన్ని ఉపసంహరించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదట అందువల్ల మిల్లులు తాము తయారుచేసిన చీరెలకు రంగు వేయటానికి ఇచ్చిన హక్కు నవంబర్ 1 నుంచీ రద్దు చేయబడుతుంది

దేశంలో వస్త్రాల పల్లయి వాడకం ధరలు మొదలైన పరిస్థితులన్నిటినీ గమనించే ప్రభుత్వం ఈ చర్యతీసుకున్నదని ప్రకటన తెలుపుతున్నది ఈ రద్దువల్ల పల్లయి దెబ్బతినటం, కొరత ఏర్పడటం జరగదని ప్రభుత్వం ఆశిస్తున్నదనీ, ఒకవేళ అవ్యాధా జరిగితే తిరిగీ కంట్రోళ్లను ప్రవేశపెట్టటానికి ప్రభుత్వం వెనకాడదని ఆ ప్రటన తెలుపుతున్నది

"ఇటీవల కొన్ని నెలలనుంచీ వస్త్రోత్పత్తి చాలా పెరుగుతున్నది 1952 జూలైలో 42½ కోట్ల గజాలు, ఆగస్టులో 41½ కోట్ల గజాలు ఉత్పత్తి అయింది

పత్తిపల్లయి బాగా ఉన్నది కనుక గుడ్డ ఉత్పత్తిబాగానే ఉంటుందని భావించవచ్చు సరుకు పుష్కలంగా ఉన్నందువల్ల ధరలు తగ్గినవి కొన్ని సందర్భాల్లో పీలింగు కన్నా తగ్గినవి

రాష్ట్రప్రభుత్వాల లెక్కలను పట్టి దేశంలో సుమారు 68 వేల చేర్ల చీరెలు, ధోవతులు కావలసివున్నట్లు తెలుస్తున్నది 1952 జనవరినుంచి జూలైవరకూ దేశంలో అమ్ముకానికి సెలకు పగటున 78 వేల చేర్ల చొరకు ఇవ్వబడ్డది ఇట్లా గజములు, వాయిల్ రకాలలో 66 వేల చేర్ల కావలసివుండగా 18 వేల చేర్ల ఇవ్వబడ్డది" అని ఆ ప్రకటన వివరిస్తున్నది

పారిశ్రామికుల తృప్తి

అహమదాబాద్, సెప్టెంబరు 80 కంట్రోలు ప్రజలకు కానీ పరిశ్రమకు కానీ ఉపయోగపడేట్లు అమలు జరగనందువల్ల కొన్నిరకాల గుడ్డలపై కంట్రోలును ప్రభుత్వం తొలగించటం మనశ్శాంతి కలిగిస్తున్నదని అహమదాబాద్ ప్రముఖ పారిశ్రామికుడూ, గుజరాత్ వాణిజ్యమండలి అధ్యక్షుడు అయిన అమృతలాల్ గోవిందాస్ పేర్కొన ప్రకటనలో ప్రకటించారు ఈచర్యవల్ల ఎటువంటి ఇబ్బందీరాదని మొత్తం కంట్రోళ్ళు పోతే బాగుండేదనీ ఆయన అన్నారు అహమదాబాద్ మిల్లు యజమానుల సంఘ ఉపాధ్యక్షుడు సవనీతిలాల్ స్కీటిహోల్ సేల్ డీలర్ల సంఘకార్యదర్శి రమన్‌లాల్ మనుభాయాలు ప్రభృతులు ప్రభుత్వచర్యకు తృప్తి వెల్లడించారు

భాట్మండు జైల్లో కాల్పులు

భట్మాండు, సెప్టెంబరు 30 భట్మాండు జైలులోనుంచి తప్పించుకొని పోదామని చూచిన దొంగలను పోలీసు రక్షకులు తిరిగి పట్టుకొనే సందర్భంలో కాల్పులవరకు వ్యవహారం ముదిరి ఒక దొంగ చనిపోగూడు, గురుడికి గాయాలు తగిలాయి.

నేపాల్‌పట్ల భారత ప్రభుత్వ వైఖరి

త్రిభువన మహారాజు ప్రశంస

భాట్మాండు, సెప్టెం 80 నేపాలు పట్ల ఇండియా అవలంబించిన వైఖరిని మెచ్చుకుంటూ, ఎటి పరిస్థితులలోనైనా, నేపాలు విభుత్వ మర్యాదను దృష్టిలో వుంచుకోవడానికి ఎట్టి లోపమూ వాటిల్లకుండా చూడటంగానే వున్నదని మహారాజా త్రిభువన్ ఇండియా రాయబారి శ్రీ సి వి ఎన్ సింహను ఆమంత్రణం ఇస్తూ పాల్గుమాటలు చెప్పారు

ఏ దేశంలోనూ, ఏ రాయబారి ఎట్టి సందర్భంలో గాని ఇట్టి మర్యాద ఇంతవరకుజరిగివుండలేదనిపరిశీలకులుభావిస్తున్నారు స్వయంగా ఒక రాజ్యాధినేత ఒక రాయబారిని ఇట్లా ఆమంత్రించడం ఇదే మొదలు అదీకాక త్రిభువన్ మహారాజు ఒక గంటసేపుకు పైగా ఇండియా రాయబారితో మంతనాలు గూడా జరిపారు

మహారాజు త్రిభువన్ తన ఉపన్యాసంలో ప్రధాని నెహ్రూ ప్రజాస్వామ్య వాదిత్వానికి జోహారులు గూడా అర్పించారు ప్రపంచంలో ప్రజాస్వామ్యధర్మవాదులలో నెహ్రూ ప్రముఖుడు అని ఆయన అన్నారు ఇట్టి నెహ్రూ విధానాలను, ఇండియా ప్రభుత్వం వైఖరులను వ్యాఖ్యానించడంలో శ్రీ సింగ్ ప్రదర్శించిన నయపాటవాన్ని గూడా మహారాజా త్రిభువన్ మెచ్చుకున్నారు

శ్రీ సింగ్ మహారాజా చెప్పిన ఈ మాటలకు సమాధానంఇస్తూ నేపాలుపిపయాలలో భారత ప్రధానికివున్న శ్రద్ధ అపరిమితమైనదని అన్నారు నేపాలు ఇండియాలమధ్య వున్న బాంధవ్యం అనిభాజ్యమైనట్టిది కొనడమేఇందుకు కారణం గడిచినకాలంలో మన రెండుదేశాలు అన్ని అవసరాల్లోనూ ఒకదానికి ఒకటి తోడ్పడుకుంటూనే వచ్చాయి ఇది ఏకముఖమైనట్టిదికాదు పరస్పరమైంది అన్నారు

నేపాలులో ప్రజాస్వామ్య ధర్మాన్ని ప్రవేశపెట్టడానికి తాను జరిపిన కృషికి తాను రాయబారిగా వున్న మూడు సంవత్సరాల్లో శ్రీ సింగు ఇచ్చిన చేయూతినుగూర్చి మహారాజు ప్రశంసించారు శ్రీ సింగ్ ఈ ప్రశంసకు ప్రత్యుత్తరంయిస్తూ, నేపాలు ఇండియా ప్రేమకు పాత్రమైనదేశం అని, అది దినదినాభివృద్ధి పొందుతుందని తన ఆశయమనిఅన్నారు నేపాలు అభివృద్ధికి ఇండియాలోని అన్ని రాజకీయ పక్షాలవారు దోహదం ఇవ్వగలరన్న విశ్వాసంగూడా తాను వుందీ అన్నారు

విప్లవ సందర్భంలో అరెస్టయినవారి విడుదల

ఈజిప్టు మంత్రివర్గ పరిశీలన

కైరో, సెప్టెంబరు 80 విప్లవ సందర్భంలో అరెస్టు చేయబడిన వారిని అందర్నీ తక్షణం విడిచిపెట్టాలని ఈజిప్టు ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది ఈ విషయాన్ని గురించి చర్చించడానికి ఈజిప్టు మంత్రివర్గం నేటి రాత్రి సమావేశం అయింది ప్రధాన మంత్రి జనరల్ నజీబ్ రాజధానిలో లేనందువల్ల సమావేశానికి ఉపప్రధాన మంత్రిసాలిమన్ హఫీజ్ అధ్యక్షత వహించాడు

దినపత్రికలలో పర్యటన చేస్తున్న జనరల్ నజీబ్ ఈవేళ సమావంద్ అనే పట్టణానికి వెళ్లాడు ఈ సమావంద్ వఫద్ పార్టీ అధ్యక్షుడైన నహాస్ జన్మస్థలం అనారోగ్యకారణంగా, జనరల్ నజీబ్‌కు స్వాగతం ఇవ్వడానికి నహాస్ తాను స్వయంగా వెళ్లలేదు, తన తరపున ఆయన మాజీ వఫద్ మంత్రి ఇబ్రహీం ఫరాగ్‌ను పంపించాడు

సూయెజ్ కాల్వ ప్రాంతాన్ని గురించి ఇటీవల బ్రిటిషు యుద్ధశాఖ మంత్రి వైస్ గడియర్ ఆంధోనీ హేడ్ చేసిన ప్రకటనలను జనరల్ నజీబ్ నిన్న తీవ్రంగా విమర్శించారు బ్యాతి ఎరిగిన పెద్దమనిషి, అందులోను మంత్రి అయినవాడు ఇలాంటి ప్రకటనలు చేయటం శోచనీయం అని ఆయన అన్నాడు

ఏ ప్రమోజనార్థం విప్లవం లేవదీయబడిందో ఆ ప్రమోజనం నెరవేరకుండా అడ్డుపడాలని దేశద్రోహులైన వారు కొందరు ప్రయత్నిస్తున్నారనీ, ప్రజలు వారి జిత్తులమారి ఎత్తులకు మోసపోక క్రమశిక్షణతో ప్రవర్తించాలనీ, జనరల్ నజీబ్ హెచ్చరించాడు

ఈజిప్టు విదేశాంగ మంత్రి అహ్మద్ ఫౌగ్ కైరోలోని బ్రిటిష్ రాయబారి సర్ రాల్ఫ్‌ను నిన్న కలుసుకొని ఆయనతో సూయెజ్ కాల్వ ప్రాంతాన్ని గురించి ఆంధోనీ హేడ్ ఇటీవల చేసిన ఉపన్యాసాల విషయం ఎత్తినట్లు బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం ప్రతినిధి ఒకడు ఈవేళ వెల్లడి చేశాడు అయితే, ఈజిప్టు ప్రభుత్వం ఈ ఉపన్యాసాలధోరణికి 'అభ్యంతరం' తెలుపుతూ సందేశంకూడా ఏదైనా పంపిందా అన్న ప్రశ్నకు ఆయన సమాధానం ఇవ్వడానికి నిరాకరించాడు సూడాన్ రాజకీయనాయకుడు మతి సుగరవు అయిన సర్ వయ్యద్ అబుల్ రహమాన్ ఎల్ మహాదీ ఈ వేళ బ్రిటిష్ విదేశాంగ మంత్రి ఆంధోనీ ఈడన్‌తో అరగంటసేపు సంప్రతింపులు జరిపాడు ఈ చర్చలు మరికొన్ని రోజులపాటు జరుగుతాయి

బాపూజీకి ప్రియమైన ఖాదీ పరిశ్రమనుప్రోత్సహించాలి

పండిత్ నెహ్రూ సందేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 1 రేపు ప్రారంభం అయ్యే గాంధీ జయంత్యుత్సవ సందర్భంగా దేశ ప్రజకు ఒక సందేశాన్ని ఇస్తూ అంతా ఖాదీ ఉద్యమానికి తోడ్పడాలి, అంతా ఖాదీని ధరించాలి ఈ విషయంగా మహాత్మా గాంధీయందు మనకువున్న భక్తి విశ్వాసాలను ఎంతగానైనా ప్రదర్శించాలి అని భారత ప్రధాని నెహ్రూ ఉద్బోధించారు

భారతదేశ సామాన్య ప్రజానీకానికి ఖాదీ ప్రాణప్రదమైంది ఈ జయంత్యుత్సవసందర్భంలో అంతా గూడా ఆ ఖాదీ ఉద్యమాన్ని, ఖాదీ ధారణను ప్రోత్సహించినట్లయితే అంతా సామాన్యప్రజతో ఐక్యతను సంధానంకోరుతున్నారని, వారు వేగపేము వేరు అన్నభావం అంతా లేనివారని వ్యక్తంఅవుతుంది అట్టిభావం వ్యక్తంఅయ్యేటట్లు అన్నివర్గాల వారు ఈజయంత్యుత్సవాలను జరిపాలి అని ఆయన అన్నారు

గాంధీజయంతి అవగానే ఎన్నో మధురస్పృహలు కల్గుతాయి మనం విధిగా నిర్వహించవలసివున్న ఎన్నో ధర్మాలు గోచరిస్తాయి ఆ విధులు, ఆదర్శాలు ఏమిటో ఈ రోజున మనం అంతా స్మరించి, వాటిని ఆచరించడంలో మనకుగల శ్రద్ధను ప్రకటించుకోవలసి వుంటుంది

ఈ విధులు అవగానే ఖాదీపంగతి చటుక్కున స్ఫురిస్తుంది గాంధీజీకి ఈ ఖద్దరు అతి ప్రియతమమైంది మనం అంతా ఖాదీనిధరించి, దాని ఆర్థికతను గూర్చి చర్చలు చేస్తూవుంటాం అయితే ఈ ఆర్థికతత్వాన్ని, విశిష్టమైన లక్షణం ఖాదీలో వుంది

చాలాకాలం ఈ ఖాదీ మనకు ఒకసంజ్ఞగా వుంటూవచ్చింది దేశస్వాతంత్ర్యంకోసం మనం సాగించిన పోరాటానికి ఖాదీ ప్రత్యేకిజ్ఞయైతన నిలిచింది ఒక స్వాతంత్ర్యానికే కాదీ, నిరాడంబరజీవనానికి, సర్వసమానభావానికి, గ్రామపరిశ్రమలకుందు, కుటీరపరిశ్రమయందు మనకుగల ప్రేమకు, వాటిని ప్రోత్సహించాలని మనకువున్న ఉత్సాహానికీ ఖాదీచిహ్నమై నమకూరింది. ఇప్పుడు ఈ రోజుల్లో తమం, నిరుద్యోగం దేశంలో పడగవిప్పి ఆడుతున్న ఈ రోజుల్లో ఈ కుటీరపరిశ్రమలు ఎంత అవసరమో కన్పిస్తున్నది అల్పపరిశ్రమలు ఎంత ముఖ్యమో తెలుస్తున్నది వీటినిపెంచి పోషించడం మూలాన నిరుద్యోగం, తమం చాలావరకు తగ్గిపోతాయి

అందువల్ల దేశప్రజఅంతా ఖాదీ ఉద్యమానికి ప్రోత్సాహం చేకూర్చగలరని నేను తలుస్తున్నాను ఆ ఖద్దరును ధరించగలరని తలుస్తున్నాను ఈ విధంగా మనకు గాంధీజీపట్లవున్న ఉరుతా భక్తిని ప్రదర్శించుకుందాం ఈ అల్పకృషి మాత్రంతో భారతదేశంలో అల్పమాన్య జనశ్రేణితో వికృతను భక్షించడమే మన ఆశయం అని పేరు పేరు పథాల నిర్మాణం మన ఆశయం కాదని లోకానికిచాటి చెబుతాం.

గాంధీజీ పదచిహ్నాలు

(1 వ పేజీ తరువాయి)

తున్న ప్రచ్ఛన్న యుద్ధాన్ని అసంధిగ్ధ వాక్యాలతో ఖండించి చెప్తున్నారు వైదేశిక విధానంలో ప్రతి వ్యవహారాన్ని శాంతిధర్మాలగీటు రాతిమీద పరీక్షించి వాటి విలువలు నిర్ణయించుతున్నారు అందుచేత ప్రపంచ పీడిత ప్రజానీకం ఆ నాడు గాంధీజీ వైపు ఎలా ఆశాదృక్కులు పరపుతూ వుండేదో, ఈ నాడు అలా జవహర్‌లాల్ను జగత్రాతగా ఆశతో చూస్తోంది గాంధీజీ తన భుజాలపైమోపి వెళ్లిన ఈ బాధ్యతను నెహ్రూ ఎంతో విజయవంతంగా నిర్వహించి ఆయనకు తగిన అనుయాయివనిపించుతో గలుగుతున్నాడు

ఇటీవల ఇండోర్‌లో అఖిల భారత కాంగ్రెసు కార్యవర్గ సభలో చేయబడిన వైదేశిక తీర్మానం ఈ పరిత్యాన్ని విస్పష్టం చేస్తోంది

మానవజాతి వ్యక్తిగత జీవితంలోనూ జాతీయ అంతర్జాతీయ జీవితాలలోనూ మహోత్సాహి పదిచిహ్నాలు రాజబాటలుగా యేర్పడినవి ఈ విధంగా ఆయన, శాంతిసౌఖ్యాలకు ఆలవాలమైన ఒక వినూతన మానవసంఘం సంపాదించటానికి పునాదులు వేసివెళ్లారు గాంధీ జయంతి మహోత్సవం జరుపుకుంటున్న ఈ పవిత్ర సమయంలో, మహోత్కృష్ట కలలుగన్న ఆవిష్కార మానవ సంఘం సిద్ధించేలా మనం భగవంతుణ్ణి ప్రార్థించుకుందాం హైహింద్.

హైద్రాబాదులో కమ్యూనిటీ ప్రాజెక్టులు

[1 వ పేజీ తరువాయి]

సామగ్రి తెప్పించు కొనుటకై భారత ప్రభుత్వం మరి 6 లక్షల రూ॥ లు అప్పుగా ఇస్తుంది

ఈ కమ్యూనిటీ ప్రాజెక్టుల మూలంగా వ్యవసాయమంతా ఆధ్యంతమూ యాంత్రికమయమై పోతుందని ప్రజల్లో వ్యాప్తమైయున్న ఒక అభిప్రాయాన్ని జహీర్ అహ్మద్ గారు కేవల అపోహగా జమకట్టి, అట్టి అనుమానం పెట్టుబోవద్దని చెప్పారు

ఈకమ్యూనిటీ ప్రాజెక్టులకు వరంగల్లు జిల్లాలోని లక్కవర, తుంగభద్రా ప్రాజెక్టులో గంగావతి, విజయవాడ జిల్లాలో బస్వవాడ సీమలను నిర్మాణ స్థలాలుగా ఎంచుకొన్నారు

ఈ కమ్యూనిటీ ప్రాజెక్టుల యాసేణ తలపెట్టిన కార్యక్రమాలలో కొత్త కొత్త పాఠశాలలూ వయోజన విద్యా కేంద్రాలూ గ్రంథాలయాలూ స్థాపించడం, గ్రామీణ కళలనూ శిల్పాలనూ ప్రోత్సహించడం, పాములు త్రవ్వడం చెరువుల మరమత్తులు, గిడ్డంగుల నిర్మాణం, ఆంబోతుల సదుపాయాలు, కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రాల స్థాపన, ఆరోగ్యకేంద్రాలు నెలకొల్పడం, మరణాగళ్లు దున్నకొన్ని ప్రచారం చేయడం, మంచి విత్తనాల పంపిణీ, కాలదేశ పరిస్థితుల కనుగుణంగా రోళ్లు చేయడం ఇత్యాదులు ముఖ్యమైనవి

కాశ్మీరువ్యవహారాన్ని కొత్తదృష్టితో ఆమూలాగ్రం పరిశీలించాలి

మధ్యవర్తిగ్రాహం భద్రతామండలికి సూచింపవచ్చునని ఢిల్లీవర్గాల భావన

ఢిల్లీ సెప్టెంబర్ 80: కాశ్మీర్ సమస్యపై మధ్యవర్తి గ్రాహం భద్రతామండలికి సమర్పించిన నాలుగో నివేదిక నేడక్కడ ప్రకటించబడ్డది అయితే ఎత్రాని నగరంలో లేనందువల్ల పూర్తి పరిశీలనకు అవకాశం లేకపోయినందువల్లనూ, నివేదికలో ఎక్కువ భాగం పనకట పంగతులను ఉదహరించటమే అయినందువల్లనూ అధికార వర్గాల వ్యాఖ్య వెంటనే రాలేదు

అయితే గ్రాహం తన నివేదికలో ఉభయ ప్రభుత్వాల వైఖరిని ప్రస్తావిస్తూ, సమితి తీర్మానాలకు అర్థం చెప్పటంలో ఉభయ ప్రభుత్వాలకు గల విభేదాలను పరిష్కారానికి అనుకూలంగా లేవని ఒప్పుకుని ఉన్నారు అందువల్ల వ్యవహారాన్ని మళ్లీ కొత్త దృష్టితో మొదటి నుంచీ పరిశీలించాలని ఆయన ప్రతిపాదించవచ్చునని ఇక్కడ భావించబడుతున్నది

సమితి ఆగస్టు 18వ చేసిన తీర్మానం కాశ్మీర్ భద్రత భాధ్యత ఇండియాదని అంగీకరించి, పాకిస్థాన్ తన సేనలను జాతీయులను అక్కడి నుంచి ఉపసంహరించాలని నిర్దేశించింది గ్రాహం ప్రతిపాదించిన కొత్త ప్రతిపాదనలు 12లో ఒక సబ్‌క్లాజుకు మినహా మిగిలిన వాటన్నిటికీ ఇండియా ఆమోదించగా, పాకిస్థాన్ అనేక సవరణలు ప్రతిపాదించింది.

సైనిక ఉపసంహరణ సందర్భంలో, ఆజాద్ కాశ్మీర్ సేనల, భారతసేనల ఉపసంహరణ జరిగినతరువాత శాంతి భద్రతల రక్షణకు సరిపడి, జనవాక్య నిర్వహణస్వేచ్ఛకు ఆటంకంగా ఉండని ప్రమాణంలో మాత్రమే సేనలు ఉండవచ్చునని చెప్పబడినది శాంతి భద్రతలరక్షణ, జనవాక్య నిర్వహణ స్వేచ్ఛ అనే ప్రస్తావన ఇండియాకు చెల్చుకూడదని పాకిస్థాన్ సవరణ ప్రతిపాదించింది కాని ఇండియా దానిని తిరస్కరించింది

పాకిస్థాన్ పరిశీలన

కరాచీ, సెప్టెంబరు 30: పాకిస్థాన్ ప్రభుత్వం నేడిక్కడ సమావేశమయినప్పుడు గ్రాహం నివేదికను పరిశీలించి, తమ ప్రతినిధిగా భద్రతామండలికి పంపుతున్న జఫ్రుల్లాఖాన్ అనుసరించవలసిన వైఖరిని నూచించినట్లు తెలుస్తున్నది

కాశ్మీర్ ముస్లిం కాన్ఫరెన్స్ అధ్యక్షుడు సర్దార్ ఇబ్రహీం రావల్పిండి నుంచి ఇక్కడికి వచ్చారు ఈయన కాశ్మీర్ వ్యవహారాలమంత్రి మహమ్మద్ హుసేనని కలుసుకున్నారు ప్రధాని బజిమ్‌ద్దీన్‌ను కూడా కలుసుకుంటారని తెలుస్తున్నది పాకిస్థాన్ ప్రభుత్వమే సంప్రదింపులకోసం ఈయన్ని పిలిపించినట్లు తెలుస్తున్నది.

బ్రిటిష్ కార్మికపక్షంలో బేవాన్ వర్గప్రాబల్యం

కార్యవర్గి ఎన్నికల్లో హెర్బర్ట్ మారిసన్ ఓటమి

మోక్ కేంబీ, సెప్టెంబరు 30 బ్రిటిష్ కార్మికపక్షం కార్యవర్గానికి బేవాన్‌తో సహా ఒక అర్గురు అతనివక్షంవారు సభ్యులు ఎన్నుకోబడ్డారు బేవాన్ సాధించిన ఘనవిజయంగా అభిజ్ఞవర్గాలవారు పేర్కొంటున్నారు

ఈ గెలవడంలో బేవాన్ పక్షీయులు ఇద్దరు పూర్వపుమంత్రులను, హెర్బర్ట్ మారిసన్, హ్యూడాల్టన్‌లను ఓడించారు.

బేవాన్‌కు విజయం కల్గినా, పార్టీలో అతనివర్గానికి ఆధిపత్యం వచ్చిందని అనడానికి వీలులేదు ఎందుచేతనంటే, వీరు ఈ ఎన్నికల్లో కార్మికపక్షం రాజకీయ వర్గంచేతనే ఎన్నుకోబడినవారు ఇంకా గ్రేడీ యూనియన్, స్త్రీలు వున్నారు వారు దాదాపుగా బేవాన్‌కు వ్యతిరేకులు

ఇంకో విషయం ఏమిటంటే, మారిసన్ అనుకున్నట్లుగా, పార్టీలో అట్టేబలం, బలంగానే వుంది. పార్టీలో అన్ని వర్గాలవారూఆయనవాయకత్వం పట్ల విశ్వాసాన్ని చూపుతూనే వున్నారు బేవాన్ కుడిభుజం అని చెప్పదగిన రిచర్డ్ క్రాస్‌మన్ గూడా ఈమాటలే అన్నారు లేబరు పార్టీ నాయకత్వం అట్లీ యే అనిపిస్తారు ఎన్నికల్లో పార్టీ మళ్లీ నెగిలితే, అట్లానే తిరిగి ప్రధానిగూడా అవుతారు అని క్రాస్‌మన్ అన్నారు.

బేవాన్‌వర్గంసాధించిన ఈవిజయాన్ని గూర్చి క్రాస్‌మన్ ఈవిధంగా అన్నారు ఇంటా బయటాగూడా సోషలిస్టు విధానాలను గట్టిగా అమలుపరిచాలని పార్టీ కోరుతున్నదనడానికి ఇది ఒక ఉదాహరణం అంతే కాక బ్రిటను, అమెరికామీద దెబ్బకుగా ఆధారపడడంకూడా పార్టీలో చాలామందికి ఇష్టతలేదు అని ఈ గెలుపు వ్యక్తం చేస్తున్నది.

పాకిస్థాన్ వెళ్ళిరాదల్చుకున్న భారతీయులకు 'పత్రాలు'

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30 పాకిస్థాన్‌కు వెళ్ళి రాదలచుకున్న భారతీయులకు 'నిరభ్యంతర పత్రాలను' ఇవ్వడాన్ని అక్టోబరు 6 నుంచి మానుకోవాలన్న నిశ్చ

క్రీడారంగం

బొంబాయి టేబుల్ టెన్నిస్

సింగిల్సులో థాకర్సే గెలుపు

బొంబాయి, సెప్టెంబరు 30 క్రికెట్ క్లబ్ ఆఫ్ ఇండియావారు ఇక్కడ జరుపుతున్న టేబుల్ టెన్నిస్ పోటీలలో ఎస్ కె థాకర్సే (17 పం॥) పురుషుల సింగిల్స్ ఛాంపియన్‌గా వచ్చాడు. ఇతని చేతిలో ఓడిపోవ ఎం ఎల్ లల్లాభాయ్ 20 పం॥ లకు గాను పరివాజే సెమిఫైనల్సులో లల్లా ప్రసిద్ధ టేబుల్ టెన్నిస్ ఆటగాడయిన ఆర్ ఖండారీని ఇండియా నంబర్ 2 అయిన విజయరత్నను ఓడించిన డి. పి పోమయ్యనూ ఓడించాడు

ఫలితాలు -పురుషుల సింగిల్స్ ఫైనల్సు-ఎస్ కె థాకర్సే ఎం ఎల్ లల్లాను ఓడించాడు (21-15,21-15, 21,15). సెమిఫైనల్సులో థాకర్సే డి. పి పోమయ్యను(21-13,21-12,21-16), లల్లా ఖండారీని (17-21,21-17,12-21, 22-20,21-17) ఓడించారు

మెన్స్‌డబుల్స్ ఫైనల్సు -యం ఎం దండెకారా, ఆర్ ఖండారీలను ఓడించారు (16-21,21-11,21-11,21-16)

వుమెన్స్‌డబుల్స్ ఫైనల్స్- మిస్ పతక్ వాలా, మిస్ దస్తూర్‌లు మిస్ కర్నోల్నర్, మిస్ తోషీలను ఓడించారు (21-14,30-22,22-20)

బ్రిటన్ నుంచి ఇండియా క్రికెట్ జట్టురాక

బొంబాయి, సెప్టెంబరు 30 ఇండియా క్రికెట్ జట్టు బ్రిటన్‌లో పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చింది పర్యటన రీ సెలలపాటూ జరిగింది

'జట్టు కాప్టెన్ హజారే విలేఖరులతో మాట్లాడుతూ జట్టులో అనుభవం కలవాళ్లు ఎక్కువమంది లేరనీ, పర్యటనపొడుగునా వాళ్లలు కురిపించవనీ గమనిస్తే ఇండియాజట్టు పర్యటన బాగానే ఉన్నదని చెప్పవచ్చు అన్నారు ఇంతవరకూ బ్రిటనుకు వెళ్లిన ఇండియా జట్లలో ఇదొక్కటే ప్రదర్శనలవల్ల లాభం సంపాదించుకలిగిందనీ, బ్రిటన్లో అన్నిచోట్లా ప్రజలు అభిమానించి ఆదరించారనీ అతడు తెలియజేశాడు

ఇండియాజట్టు ఆటను గురించి అతడు ఈ విధంగా అన్నాడు

మంజ్రేకర్, డి. కె గైక్వాడ్‌లు బాటింగులో ప్రత్యేక నైపుణ్యాన్ని చూపించారు పి రాయ్ మొదట్లో బాగానే ఆడాడు గోపీచాన్ సరీగా ఆడలేకపోవటం విచారకరం బాటింగ్ లోపంవల్ల మనజట్టు దెబ్బతిన్నది అయితే ఫీల్డింగుమాత్రం అభివృద్ధి అయింది "

ఈతలో కొత్త బ్రిటిష్ రికార్డు

బ్లాక్‌పూల్, సెప్టెంబరు 30 బ్రిటిషు విమానదళోద్యోగి జె హార్ డ్రాక్ (30 వంలం) నిన్న ఇక్కడ ఈతలో కొత్త బ్రిటిషు రికార్డు స్థాపించాడు. వెయ్యి గజాల దూరాన్ని ఫ్రీ స్టయిల్‌లో (బారతీత) 11 నిమిషాల 40 సెకండ్లలో ఈదాడు పాత రికార్డు 11 ని 54 6 సెకండ్లు

వార్ డ్రాక్ ఫ్రీ స్టయిల్ ఈతలో మైలుదూరం మొదలుకుని 100 గజాల పందెంవరకూ ఒక్క 500 గజాల పందెం మినహా అన్నిటిలోను బ్రిటిషు ఛాంపియన్‌గా ఉన్నాడు

రాష్ట్రంలో వ్యాయామ విద్యా బోర్డు ఆవశ్యకత

మద్రాసు, సెప్టెంబరు 30 "రాష్ట్రమంతటా వ్యాయామ సంఘాలను (ఫిజికల్ కల్చర్ క్లబ్స్) ఏర్పాటు చేయించేనిమిత్తం ఫిజికల్ కల్చర్ బోర్డు నొకదానిని ఏర్పాటు చేయటం అవసరం" అని మద్రాసు ప్రభుత్వ డెవలప్‌మెంట్ శాఖ కార్యదర్శి జె ఎం లోబో ప్రభువు నేడు సాయంత్రం గోఖలేహాలులో జైయం ఐ ఎ వారం వ్యాయామవిద్యా దినోత్సవానికి అధ్యక్షత వహిస్తూ సూచించారు

"ప్రస్తుతం వ్యాయామ విద్యా భ్యాసానికి కావలసినంగా లేకుండా ఉన్నది దీనికోసం మద్రాసు కార్పొరేషన్‌వారు వారి పాఠశాలలను పాఠశాల పని చేయని సమయాల్లో వ్యాయామసంఘాలు ఉపయోగించుకు నేవిలు కలిగిస్తే బాగుంటుంది రాష్ట్రమంతటా వ్యాయామసంఘాలకు శిక్షకులనీ, స్థలాలనీ, ఇతర సదుపాయాలూ ఇవ్వించి నిర్వహించటానికి రాష్ట్రబోర్డు ఒకటి అవసరం ఈ విషయమై క్రీడావినోదాల మంత్రి రామనాడ్ రాజాగారితో సంప్రదిస్తాను" అని ఆయన అన్నారు

వై యం ఐ ఎ ఫిజికల్ కల్చర్ క్లబ్బు సభ్యులు వ్యాయామ ప్రదర్శనలు, యోగాసన ప్రదర్శన, బరువు పెత్తటం మొదలైనవి చేశారు

విజయవాడ క్రికెట్

విజయవాడ, సెప్టెంబరు 27 : ఈ వేళ పి డబ్లియు డి గ్రవుండ్సులో ఆంధ్ర జింఖానాక్లబ్ జట్టుకూ రాఘవాచారి జట్టుకూ క్రికెట్‌పోటీ జరిగింది ఆంధ్ర జింఖానాజట్టు 6 వికెట్లతేడాతో గెలుపు సాధించింది జింఖానా బౌలర్ మిశ్రీ పరుగుల నష్టానికి 8 వికెట్లను పడగొట్టాడు అందరిలోకీ పెద్దస్కోరు చేసినవాడు సూర్యప్రకాశరావు (21) (ఒ వి)

కాశ్మీరు అభివృద్ధికి 10 కోట్ల రూ. వ్యయం

పంచవర్ష ప్రణాళిక ప్లానింగ్ కమిషన్ మంజూరు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29 జమ్మూ, కాశ్మీర్, లడాక్ సర్వతోముఖాభివృద్ధికి ప్లానింగ్ కమిషనువారు 10 కోట్ల రూపాయిల పంచవర్ష ప్రణాళికను ఆమోదించారు

దీనిలో మూడుకోట్ల రూపాయిలు జమ్మూ-శ్రీనగరుల మధ్య పర్వతాల్లో ఒక పారంగం -తివ్వడానికి వినియోగపడుతుంది ఇప్పుడు జమ్మూనుండి శ్రీనగరుకు 9 వేల అడుగుల ఎత్తునవున్న బలిహాలు కనుమగుండా ప్రయాణం చేయాలి రెండు మూడు మాసాల పర్యంతము ఈ కనుమహిమావృతమై వుంటుంది శీతకాలంలో ఇరుకయిన ఈ కనుమలో చాల ప్రాణాలు నష్టమవుతున్నవి ఇప్పుడు తివ్వ పారంగం మూలమున ఈరెండు ప్రదేశాలకు దూరం 22 మైళ్లు తగ్గుతుంది ఇంతకాలం విముఖ్యమైనదీ కాశ్మీరులోయకు తక్కిన భారతదేశానికి మధ్య అన్ని ఋతువులలోను ప్రయాణం చేయ వీలైనట్లయితే ఇరువైపుల తోడ్పడుతుంది ఇతర పాదతులు, గృహపరిశ్రమల అభివృద్ధికి 40 లక్షలు, యాత్రీకులకు సౌకర్యాలు కల్పించి వారిని ఆకర్షించే పథకాలకు 15 లక్షలు, వ్యవసాయాభివృద్ధికి 15 లక్షలు, పశుసంగ్రహాభివృద్ధికి 15 లక్షలు, ఓషధుల పంపకానికి 15 లక్షలు; రోడ్లు నిర్మాణానికి, ప్రస్తుత రోడ్లను అభివృద్ధి చేయడానికి 1 కోటి 50 లక్షల రూపాయిలు, ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు, బంజర్ భూముల పాను, తరదల నివారణకు 860 లక్షలు, మంచి నీటి సరఫరాకు 50 లక్షలు, కమ్యూనిటీ ప్రాజెక్టులకు 80 లక్షలు, కాశ్మీరు ప్రభుత్వంవారు 23 కోట్ల 26 లక్షల రూపాయిల పథకాలు తయారు చేశారు. వీటిని పరిశీలించి ప్లానింగు కమిషనువారు 10 కోట్ల రూపాయలు మాత్రం మంజూరు చేశారు

స్టేట్ కౌన్సిలుకు కె. సి. రెడ్డి ఎన్నిక

కెంగుకూటు సెప్టెంబరు 30 మైసూరు శాసనసభ నియోజక వర్గం నుంచి స్టేట్స్ కౌన్సిలు సభ్యత్వానికి పోటీచేస్తున్న కె చంగల్రాయరెడ్డి గారికి ఎదురూ పోటీగా నిలబడినందున ఆయన ఎన్నిక అయినట్లు అక్టోబర్ 4వ ప్రకటించబడుతుంది వామి చేసిన తుదిగడువు నిన్నటితో ముగిసింది

గత ఎన్నికల్లోఆయన రాష్ట్రపతుకు ఎన్నిక అయినారు కాని దరిమిలా కేంద్రమంత్రిగా నియమితులయి వందుకల్ల, 6 నెలలలో పలపార్లమెంటుకు ఎన్నిక కావలసి వచ్చింది

స్టేట్స్‌కౌన్సిల్ ఖాళీ తిమ్మయ్య గారి రాజీనామా వల్ల ఏర్పడింది

నాగాప్రాంతాలలో శాంతి సంరక్షణ

బర్మా - భారతప్రభుత్వ ప్రతినిధుల సంప్రతింపులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30 బర్మాలోని నాగా కొండజాతి ప్రజలు అస్సాంలోని నాగా కొండజాతి ప్రాంతాలపై దాడు జరిపి దౌర్జన్యాలు పాగిస్తున్నట్లు తెలియవచ్చింది నాగా కొండజాతి ప్రాంతాలలో శాంతి రక్షణకు ఏమి చర్యలు తీసుకోవాలో చర్చించే నిమిత్తం ఇండియా బర్మా ప్రభుత్వాల ప్రతినిధులు వచ్చేవారం రంగూన్‌లో సమావేశం అవుతారని తెలుస్తున్నది

ఉభయపక్షాల సైనికులతో కూడిన ఒక పటాలాన్ని నాగా ప్రాంతాలకు పంపించాలని వీరు ఉద్దేశిస్తున్నారు

ఈ సంప్రతింపులకు ఇండియా తరఫున అస్సాం ప్రభుత్వ కొండజాతి ప్రాంతాల కార్యదర్శి, అస్సాం గవర్నరు సలహాదారు, రంగూనులోని భారతీయ రాయబార కార్యాలయాధ్యోగి ఒకడున్నూ హాజరు అవుతారు

అజయ ఘోషకు పాస్‌పోరు నిరాకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30 అక్టోబరు మొదటివారంలో జరిగే సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టి సమావేశంలో పాల్గొనేందుకు మాస్కో వెళ్లదలచిన భారత కమ్యూనిస్టుపార్టి కార్యదర్శి అజయఘోషుకు పాస్‌పోర్టు నిరాకరించబడింది

పశ్చిమ రాజ్యాల రక్షణ

రిడ్జివే ప్రకటన

పారిస్, సెప్టెంబర్ 28 "తక్షణం పెద్ద ఎత్తున దండయాత్ర జరిగేట్లయితే ప్రస్తుతం పశ్చిమ రాజ్యాల రక్షణలు దానికి తిట్టుకు తేంగుకు చాలినట్లుగా లేవు" అని యూరప్‌లో మిత్రరాజ్య సర్వసేనాని జనరల్ రిడ్జివే నేడిక్కడ అమెరికన్ విలేఖరులతో మాట్లాడుతూ ప్రకటించాడు

జెట్ విమానాలకు కావలసిన ఫ్యూయల్‌ను సప్లయి చేసే నిమిత్తం ఫ్రాన్సులో ఒక పైప్ లైనును నిర్మించేవిషయమై తాను స్థానిక ప్రభుత్వంతో సంప్రదిస్తున్నానని, దానికి కావలసిన డబ్బు ఒక ఏడాదిలో జత పడుతుందనీ అయన అన్నారు.



హైదరాబాదు ముఖ్యమంత్రినీ, సంస్థాన మహాదారునూ, మరికొందరు మంత్రులనూ వెంటబెట్టుకొని హైదరాబాదు ప్రభువు మీర్ ఉస్మాన్ అలీఖాన్ బహదూర్ సింగభద్రప్రాజెక్టుపనులను పాదధారంగా పరిశీలిస్తున్న భారతప్రధాని నెహ్రూ

ప్రజాసోషలిస్టుపార్టీ విధానం

నూత్న కార్యవర్గ తీర్మానాలు

బొంబాయి, సెప్టెంబరు 29 కె ఎం పి పి సోషలిస్టుపార్టీలలో సభ్యులుగావుండినవారందరు ఇప్పుడు మళ్లీ సభ్యులుగా చేరితే నేగాని ప్రజాసోషలిస్టుపార్టి సభ్యత్వానికి అర్హులు గావుండరని పార్టీ కార్యవర్గంవారు నిర్ణయించారు ఆచార్య కృపలానీ అధ్యక్షతన జరిగిన ఈ జాతీయ కార్యవర్గ సమావేశం నేడు సమాప్తమైంది

సమంబరు మూడోవారంలో కార్యవర్గం కలకత్తాలో సమావేశమవుతుంది కార్యవర్గంవారు ఈక్రింది నిర్ణయాలు చేశారు రాష్ట్రాల్లోను, పార్లమెంటులోను రద్దయిన రెండుశాసన సభాపక్షాలూ ఏకంకావాలి రెంటికీ ఒక నాయకుడు, ఒకేక్రమ శిక్షణము వుండాలి మద్రాసురాష్ట్రము నందు కె ఎమ్ పి పి సభ్యులు, యూ డి ఎఫ్‌తో కలిసి మంత్రివర్గాన్ని శ్రీ ప్రకాశంపంతులుగారి తరణోపాయం కనుగొనేవరకు సోషలిస్టుపార్టీ తన నాయకునిక్రింద పని చేస్తుంది కొత్తపక్షాల విషయమై నిర్ణయం జరిగే వరకు పాత సోషలిస్టు పక్షాలే పార్టీ పక్షంగా వుంటుంది కొత్తపార్టీ విధానాలను, క్రమశిక్షణయును అంగీకరించని కె ఎం పి పి సోషలిస్టుపార్టీ సభ్యులపై క్రమశిక్షణచర్య తీసుకోవచ్చును క్రమశిక్షణతో వ్యవహరించనివారిని కొత్త పార్టీలో సభ్యులు కావుండా నిషేధించవచ్చును

ఈ వార్టికి ఒక భూమివిధానాన్ని నిర్వచించడానికి ఒక ఉపసంఘాన్ని నియమించడమైనది ఈఉపసంఘంలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్, డా॥ పి పి ఘోష్, పాటిల్ అలిగారలు సభ్యులు రాష్ట్రీయ కమిటీలలో ఆలోచించి ఈ ఉపసంఘము భూమివిషయమై పార్టీ అవలంబించాల్సిన విధానాన్ని నిర్వచిస్తుంది భూమిని పునర్విభజించే విషయమునను, భూమి సంస్కరణల విషయమునను పార్టీ ఏ విధానం అవలంబించాలి? అనే విషయమై ఈ ఉపసంఘం కార్యవర్గానికి సలహాయిస్తుంది కార్యవర్గంవారి అనుమతి లేనిది భూమిసంస్కరణల విషయమై పార్టీ సభ్యులు కావలసిన పథకాలలోగాని, చెలపలగాని అంతిమ శాసనచేయ వీలు లేదు రాష్ట్రీయ సంఘాలు ప్రతిఘటించి భూస్వాములు కవులుదార్లను వెళ్లగొట్టకుండా చేయాలి శాంతియుతమైన అన్నిమార్గములు విఫలమైనప్పుడే సత్యాగ్రహము చేయాలి

కొత్తపన్నులు భరించగలిగిన వారిపై విధించే పన్నులను, ఉత్తరోత్తర ప్రజలకు హెచ్చు సౌకర్యాలు చేకూర్చే పన్నులను పార్టీపరిగణించాలి దురాశా ఖర్చుకు కారణభూతమయ్యే పన్నులను ప్రతిఘటించాలి

భాషారాష్ట్రాలు. న్యాయమైన పద్ధతిలో రాష్ట్ర పునర్విభజన జరగాలి రాష్ట్రాలను పునర్విభజించడంలో భాషకు, పరిపాలనా సౌకర్యానికి, దేశ ఆర్థిక ఐక్యతకు ప్రాముఖ్యం యివ్వాలి పరిహద్దు తగాదాలను పరిహద్దు కమిషన్లు పరిష్కరించాలి ఒకానొక ప్రాంతాన్ని ఒక రాష్ట్రంలో కలపాలనిగాని ఆ రాష్ట్రమునుండి తీసుకోవాలనిగాని పార్టీశాఖ ఏదీకోరలేదు

పంచవర్ష ప్రణాళిక పంచవర్ష ప్రణాళికలో ప్రజలు నిర్వహించదగిన ప్రాజెక్టులకు తోడ్పడే విషయము, కమ్యూనిటీ ప్రాజెక్టులు, భారత సేవాసమాజముల విషయమై కార్యవర్గంవారు చర్చించారు పంచవర్ష ప్రణాళికలోని సాంఘిక-ఆర్థిక సూత్రములకు సభ్యులు ప్రజలకు మైనపుణ్యతలు తెలిపారు ఐ ఎ ఎస్ పరీక్షలో ప్రవేశపెట్టబడిన అంశాల స్పష్టీకరణకై యిద్దరు పార్టీ సభ్యులు శ్రీమతి సుచేతా కృపలానీ, అశోక్ మెహతాగారలు, శ్రీ గుల్జారీలాల్ నందాగారిని కలసికొని చర్చించాలని నిర్ణయించారు పంచవర్ష ప్రణాళికలో ప్రజలు నిర్వహించాల్సి వున్న ప్రాజెక్టుల నిర్మాణంలో తాము తోడ్పడ గోరుతున్నట్లు కార్యవర్గంవారు స్పష్టం చేశారు

కార్మిక విధానము పార్టీయందలి ట్రేడ్ యూనియనిస్టుల సభను అక్టోబరులో సమావేశపరచి ఒక కొత్త కార్మిక విధానాన్ని ప్రకటించాలని కార్యవర్గం నిశ్చయించింది శ్రీ అశోక్ మెహతా ఈ పార్టీ సమావేశకర్తగా వుంటారు

కార్యవర్గంవారు రాష్ట్రీయ కమిటీల నిర్మాణం పూర్తిచేశారు కొన్ని కమిటీలలోని సభ్యుల పేరను కార్యవర్గం ప్రకటించలేదు స్థానిక నాయకులతో ఆలోచించి చిన్నప్రకటిస్తారు వింధ్యప్రదేశ్‌కు యింతవరకు కమిటీని నియమించలేదు.

గ్రామప్రాంతాల్లో విద్యావ్యాప్తి

కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి పథకం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29 గ్రామప్రాంతాలలో ప్రాథమిక మాధ్యమిక విద్యావ్యాప్తికగాను భారతప్రభుత్వ వ్యవసాయశాఖామంత్రి డా॥ పంజాబ్ రావ్ దేశముఖ్ తక్కువ ఖర్చుతో నిర్వహించదగిన పథకం ఒకటి తయారు చేసినట్లున్నూ, ఆ పథకం ప్రధానమంత్రి పండిట్ నెహ్రూకు కూడా వచ్చినట్లున్నూ తెలుస్తున్నది డా॥ దేశముఖ్ గారి పథకంలోని ముఖ్యాంశాలు ఇవి —

కేంద్రప్రభుత్వం ఈ పథకం నిర్వహణకై 2½ కోట్ల రూపాయలు (గ్రాంటు ఇన్ఎయిడ్, ఇలాగే రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఇలా ఒక 2½ కోట్ల రూ ఇందుకోసం కేటాయించాలి అయితే రాష్ట్రప్రభుత్వాలు ఇందులో కొంతభాగాన్ని గ్రామ ప్రజలవద్దనుంచి సేకరించవచ్చు ఇలా పోగైనడబ్బుతో దేశం మొత్తంమీద ఒక లక్షదాకా ప్రాథమిక పాఠశాలలూ, 50,000 మాధ్యమిక పాఠశాలలూ, 25 వేల హైస్కూళ్లూ గ్రామప్రాంతాల్లో నెలకొల్పవచ్చునని దేశముఖ్ గారు అందనా వేశారు ఈ స్కూళ్లలో పెద్దలేమి పిన్నలేమి ఏడాదికి సుమారు 70 లక్షలమంది విద్యార్థులకు చదువు నేర్పడానికి వీలవుతుంది పొలాలమీద పనిపాటులు చేసుకోవలసిన కాలంలో అవగాశమున్నప్పుడు అప్పుడూ, స్కూళ్లకూ సెలవులు ఇవ్వబడతాయి ఈ పథకంవల్ల గ్రామ ప్రాంతాలలో విద్యావ్యాప్తి కలగటం ఒక్కటేకాదు ఫలితం, విద్యావంతులై నిరుద్యోగులై వున్న యువకులకు ఇంగువల్ల జీవనం కూడా లభిస్తుంది దేశముఖ్ గారి లెక్కను ప్రతి అధ్యాపకుడికి సెలవు 50 రూ లేక 60 రూ జీతం లభిస్తుంది ఒక్కొక్క స్కూలుమీద ప్రాథమిక పాఠశాల అయితే, ఏడాదికి 750 రూ మాధ్యమిక పాఠశాల అయితే 500 రూ, హైస్కూలు అయితే 3000 రూ ఖర్చు అవుతుంది ఈ ఖర్చులో ఒక మూడవవంతు గ్రామప్రజలు యింకో మూడవవంతు రాష్ట్ర ప్రభుత్వాలూ తక్కినది కేంద్ర ప్రభుత్వమూ భరించాలి

భూమిపిస్తును బట్టిగాని లేక ఇతర ఆదాయ ప్రమాణాలను బట్టిగాని రాష్ట్రప్రభుత్వాలు గ్రామ ప్రజలవద్ద నుంచి ఈ పథకం నిమిత్తం పన్నులు వసూలు చేయాలి ఇందుకు వీలుగా కేంద్రప్రభుత్వం దేశానికంతటికీ వర్తించేశాసనం ఒకటి తయారు చేయాలి ఈ శాసనాన్ని ప్రతి గ్రామంలోను నిర్బంధవిధిగా లేక ఆ గ్రామప్రజల ఇష్టాన్నిబట్టి అమలు జరపాలి ఈ పాఠశాలలలో చదువు కొనే విద్యార్థులు కొంతశ్రమతోపాటు పాలాలమీద విధిగా పనిపాటులు చేయవలసి వుంటుంది

మద్రాసు "సోషల్ అండ్ కల్చరల్ క్లబ్"

మద్రాసు, సెప్టెంబరు 29 మద్రాసు సోషల్ అండ్ కల్చరల్ క్లబ్బు దశరా ఉత్సవాలు 2వ తేదీన సంగీత నృత్య ప్రదర్శనంతో ముగిసినవి బి ఎన్ రెడ్డిగారు అధ్యక్షతవహిస్తూ పిల్లల మనస్సు తెరిగి వాళ్ళ అభిరుచులకు అనుగుణంగా ప్రోత్సహించవలెనని ఆ పరమస్నేహితు సంఘాధ్యక్షులు దొర్బాల శోభనాద్రి శాస్త్రిగారు స్వాగతం చెప్పారు సుబ్బరాయ శర్మ సత్యనారాయణగారు రచించిన నాటికలు పిల్లలు ప్రశంసనీయంగా ప్రదర్శించారు పెద్దలచే ఏకాంకిక నాటికల ప్రదర్శనాలఅనంతరం అభినందనాలతో ఉత్సవాలు ముగిసినాయి

'ఐసెన్ హోవర్ పొరబాట్లు'

—(o)—

ప్రెసిడెంటు ట్రూమాన్ ఆరోపణ

ట్రూమాన్ ప్రదర్శరైలు, సెప్టెంబరు 30: బరోపాలో సర్వసేనానిగా వుండగా జనరల్ ఐసెన్ హోవర్ తన గొప్ప పొరబాట్లువల్ల అమెరికాకు ఉపద్రవం తెచ్చి పెట్టాడని ప్రెసిడెంటు ట్రూమాన్ నేడు ఆరోపణ చేశారు రష్యన్లవల్ల ప్రపంచ శాంతికి జరుగుతున్న ఉపద్రవాన్ని ఆయన అమెరికాకు తెలియనివ్వలేదు 'అమెరికా రష్యాల్ని అత్యంత సన్నిహిత మిత్రులుగా ఎందుకు వుండగూడదో తెలియంలేదు' అని ఐసెన్ హోవర్ అన్న మాటలకు అమెరికన్లు చాలా విలువ యిచ్చారు ఈ మాటలు అమెరికాకు చాలా హానికలుగజేశాయి "1945 నుంచి ఐసెన్ హోవర్ యింతకంటె మంచినలహా యిచ్చినట్లయితే 1946, 47 48 సంవత్సరాలో కమ్యూనిస్టు సామ్రాజ్య తత్వంవల్ల కలిగే ముప్పునుగూర్చి ప్రపంచం ఎంతగా మేలుకొనేది' అని ఐసెన్ హోవరు తన ఎన్నిక ప్రచారంలో ఉపన్యసిస్తూ అన్నారు

తూర్పు యూరపుకు మార్షల్ పథకం

యూరప్ ఎసెంబ్లీ సూచన

స్ట్రాస్‌బర్గ్, సెప్టెంబరు 29 — మార్షల్ పథకంవంటి ఒక సహాయ కార్యక్రమం ద్వారా తూర్పు యూరప్ దేశాలకు సాయపడి, తద్వారా వాటిమీద సోవియట్ పట్టును సడలింపజేయాలని యూరప్ ఎసెంబ్లీ నేడు ఏకగ్రీవంగా సూచించింది

యూరపులోఉన్న దేశాలన్నీ యూరప్ కౌన్సిల్‌లో కేరటానికి గాను బ్రిటిష్ ప్రతినిధీ, పార్లమెంటు కన్సర్వేటివ్ సభ్యుడూ అయిన మేజర్ బట్లర్ బీమన్ ఒక ప్రణాళికను సూచించారు అది తూర్పుగా ఉన్నది

(1) తూర్పు యూరప్ 'విముక్తి' పొందినప్పుడు ఆర్థికసహాయం చేయటానికి ఒక కార్యక్రమాన్ని సిద్ధం చేయటం (2) తూర్పు, పశ్చిమ రాజ్యాల మధ్య వ్యాపారాన్ని పెంచటం (3) ప్రచారాన్ని ఇంకా మంచి పద్ధతిలో జరపటం (4) తూర్పు యూరప్ కొందిశీకులపట్ల ఎక్కువ శ్రద్ధను చూపించటం

"మనం ఇవి పరిశీలనను బలహీనం చేయాలేకాని, దానిని బలపరచాలని చూడకూడదు" అని ఆయన హెచ్చరించారు.

శ్రీ సదన్ వార్షికోత్సవం

మద్రాసు సెప్టెంబరు 30 ఆర్థిక మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం నిన్న సాయంత్రం సైదాపేట్‌లో శ్రీ సదన్ వార్షికోత్సవమునకు అధ్యక్షత వహిస్తూ ప్రశంసనీయముగా పని చేయుచున్నందుకు శ్రీ సదన్, విజిలెన్సు సోంధికారులను ప్రశంసించి ఇటువంటి సంస్థలు అవసరం లేని రోజు త్వరలో రావాలని కోరుతున్నామని అన్నారు

పర్టిసైడ్ స్కూళ్ళ ఛీఫ్ ఇన్‌స్పెక్టరు శ్రీ యం పి నారాయణమేనన్ మంత్రిగారికి శ్రీమతి సుబ్రహ్మణ్యంకు స్వాగతి మిచ్చారు విజిలెన్సు సర్వీసు డైరెక్టరు శ్రీమతి టి టి లక్ష్మి శ్రీమతి మేరీ యక్ క్లబ్‌వారు చిత్రపటమును బహూకరించారు శ్రీమతి కమలా సుబ్రహ్మణ్యం పాటలలో గెలుపొందినవారికి బహుమతులు పంచారు

శ్రీమతి పి టి రాజగోపాల్ వార్షిక నివేదిక సమర్పించి నివేదిక కాలంలో శ్రీ సదన్‌లో 71 మందిని విజిలెన్సు గృహాలలో 197 మందిని చేర్చుకోబడ్డారనీ ప్రస్తుతం ఈ రెండు సంస్థలలో 812 మంది వున్నారనీ పెబ్బ పదవి చూపించిన సేవను విస్తృతం చేయగలమని చెప్పారు

శ్రీమతి రాజగోపాల్ వందనములతో కార్యక్రమం ముగిసింది.

రేడియో

శుక్రవారం, 3 అక్టోబరు

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వార్తలు 7-15 మద్రాసు (బి) వరె 7-30 మద్రాసు వరె 8 ఆంగ్లమున వార్తలు

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 మద్రాసు (బి) వరె 1-30 మద్రాసు (ఎ) వరె 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2 మద్రాసు (బి) వరె 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థు కు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు

సా॥ 5-30 షేక్ అదంసాహెబ్ వాద్యస్వరం 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణం 6-15 సంగీత శిక్షణ 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 కొంటెంగారి కొత్తిల్లు (రూపకం) రచన మునిమాణిక్యం వరసింహారావు 7-45 ప్రసంగం 8 విభీషణ శరణాగతి (హరికథ) లంక వెంకట సుబ్బయ్యశాస్త్రి భాగవతార్ 9 ఆంగ్లమున వార్తలు 9-15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతం 7-15 తమిళమున వార్తలు 7-30 మైథిలీ శ్రీనివాసన్ 8 ఆంగ్లమున వార్తలు

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు (తమిళం) మహిళా మండలి (తమిళం) 1-30 గీతమంజరి (రి) 1-40 హిందీలో వార్తలు 1-50 గీతమంజరి (రి) 2 తెమిళమున వార్తలు 2-10 మద్రాసు (బి) వరె 2-15 ఉన్నత పాఠశాలు విద్యార్థులకు (తమిళం) 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు (తమిళం) 4-30 పాశ్చాత్య సంగీత(రి)

సా॥5-30 కె ఆర్ దేవకీటి ఎస్ సుశీల 5-45 వి. మూలితి, 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వా, (ఆంగ్లం)6-20 ఆర్ ఎస్ కృష్ణస్వామిఅయ్యంగార్, 7-0 గోష్ఠిగానం, 7-15 తెమిళమున వా॥ 7-30 గీతమంజరి (రి) 7-48 జంత్రసమ్మేళనం, 8-0 హీరాబాయ్ బరోడ్కర్ (రి) 8-15 కె సుబ్బలక్ష్మి బిగ, 9-0 ఆంగ్లమున వా॥ 9-15 తంత్రశాస్త్రం వైష్ణవసాంప్రదాయం (ఆంగ్ల ప్రసంగం), 9-30 మద్రాసు (బి) వరె,

మద్రాసు (బి)

ఉ॥ 7-0 తెలుగున వా॥ 7-15 పాత్రుడు ఎ జి సుబ్రహ్మణ్యం (రి) 7-30 మద్రాసు (ఎ)వరె,

మ॥ 12-0 కార్మికుల కార్యక్రమం 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు, 1-0 గీతమాలిక (రి) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 గీతమంజరి (రి) 1-50 తెలుగున వా॥ 2-0 వయోలిన్ విలయ విద్వాంసుడు, 2-15 'ఉన్నతపాఠశాలా విద్యార్థులకు, 4-0 ప్రాథమిక పాఠశాలావిద్యార్థులకు 4-30 మద్రాసు (ఎ) వరె,

సా॥ 5-30 మద్రాసు (ఎ)వరె, 6-20 హాయంసంగీతం (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 హక్కులరక్షణ, గ్రంథ కర్తృత్వం (కన్నడ ప్రసంగం), 7-45 మదరాసు (ఎ) వరె, 8-0 పిల్లెథివాని (వాటిక) కథ'కల్కి', 9-0 మద్రాసు (ఎ)వరె, 9-30 శ్రీతిలలోరిన పాటలు, 10-0 ఆర్ కె వెంకటరామశాస్త్రి వయోలిన్ రాగం, తానం, పల్లవి

హైదరాబాదు

ఉ॥ 7 తెలుగున వార్తలు 7-15 జానావాయిదు (గాత్రం) 7-45 తుమ్రా అబ్దుల్ అజీజ్ 8 ఆంగ్లమున వార్తలు 8-15 గీత్ (రి) 8-25 తబ్లా భావ్ సాహెబ్ దీక్షిత్ 8-35 భజన్ లక్ష్మణరావు 8-45 దాదాఫుజల్ అబ్దుల్ అజీజ్ 9 ఉర్దూలో వార్తలు

మ॥ 12-30 గీతమాలిక (రి) 12-50 మహారాష్ట్రమున వార్తలు 1 మాలికా ఫుఖాజ్ (రి) 1-10 సంగీతసుధ (రి) 1-30 ఆంగ్లమున వార్తలు 1-40 గీతమంజూష (రి) 1-50 తెలుగున వా॥

సా॥ 5-30 మహారాష్ట్రమున కార్యక్రమం 6 ఆంగ్లమున వార్తలు 6-10 స్థానిక ప్రకటనలు 6-15 పట్టు రాజగోపాలన్ 6-45 గ్రామసీమ 7 తెలుగున వార్తలు 7-15 గ్రామసీమ 7-45 కన్నడమున వార్తలు 8 ఉర్దూలో వార్తలు 8-15 వాయుడుశాబ (రూపకం) రచన విట్టూరి సుబ్రహ్మణ్యం 8-30 గీత్ (రి) 8-40 తబ్లా భావ్ సాహెబ్ దీక్షిత్ 8-50 తుమ్రీ అబ్దుల్ అజీజ్ 9 ఆంగ్లమున వార్తలు 9-30 సైజునం (వాటిక) రచన టేకుమళ్ళ కామేశ్వరరావు 9-55 అధ్యాత్మ రామాయణకీర్తనలు

నేడే అపూర్వమైన విడుదల
(2—10—52)
4-వ వారము సెలెక్టు మద్రాసు లోజరు 8 ఆటలు
శేష్ మహల్ ... విజయవాడ

చంద్రకళవారి
1952 పం॥పు గొప్ప జానపద చిత్రము!!
నీలమ్ పారి
(హిందీ)
గీతాబాలి * కుల్‌దీప్
పజ్జన్ * నవ్రూ * గోపీ
నటించినది
మరియు
జయ - రాజమండ్రి | రత్నం - పాలకొల్లు
పిలెక్సు - విశాఖపట్టణం | హరిహర్ మహల్ - గుంటూరు
ప్యాలెస్ - కాకినాడ | వెంకటేశ్వర - తెనాలి
ఇప్పుడు ప్రదర్శింపబడుచున్న కేంద్రములు
మెజస్టిక్ - కెం